THE POPULAR ANNA LIBRARY

DAMAYANTI.




శ్రీరస్తు

దమయంతీ చరిత్రము.



(పాతివ్రత్య ప్రభావము.)



హిందూథియలాజికల్ హైస్కూలు

ఉపాధ్యాయులును

అభినయగీతాది గ్రంథకర్తయు

నగు

పంచవటి - వేంకటరామయ్యచే

విరచితము.

స్కాటన్ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

చెన్నపట్టణము.

1911

[వెల అణా 1.

శ్రీ

దమయంతీ చరిత్రము.

విదర్భదేశమును భీముడను రాజు రాజ్యపరిపాలనము సేయుచుండెను. అతడు సమస్త భోగభాగ్యములచేత నొప్పి యుండినను బిడ్డలు లేనందున మిక్కిలి వ్యసనము గలవాడై భార్యతోఁగూడి యడవికిఁబోయి తపస్సుచేయఁగోరెను. [illegible] దమనుడను మునీంద్రుని గని యాతని యనుగ్రహముచేత [illegible] యంతియను పుత్రికను, దముడు, దాంతుడు, దమనుడు [illegible] మువ్వురు పుత్రులను బడసెను. వారిలో దమయంతి [illegible] న్యారత్నము రత్నము వలె ప్రకాశించుచు [illegible] నొప్పియుండెను. ఈమె [illegible] తన చెలికత్తెలతో [illegible] గారవనమునకు బోయి వినోదార్థము [illegible] తోషంబున [illegible] [illegible] లు ఆకసమునుండి క్రిందికి వ్రాలినవి. [illegible] చెలికత్తెయును [illegible] నొక్కొక్క [illegible] పట్టుకొనెను. ఆపక్షులలో నొక్కటి మనోహరమైన మనుష్య [illegible] దమయంతినిజూచి "అమ్మా! [illegible] వచ్చియున్నాము. [illegible] నిషధదేశమునందు [illegible] మహారాజు [illegible] నలుడను వాడు [illegible] న్నాడు. అతడు మహాకీర్తిసంపన్నుడు, సౌందర్యవంతుడు, భాగ్యవంతుడు. సర్వగుణసంపన్నుడు, అతని వర్ణింప [illegible]

వల్లను లేరము కాదు. కావున నీవు ఆయనను వివాహంబాడిన మిక్కిలి శ్రేయస్కరముగా నుండును. నీయొక్క మంచిగుణములకు, [illegible] కు, [illegible] సౌందర్యములకు, ఆయన [illegible] పురుషుడు. ఆయనతప్ప వేఱొక [illegible] పురుషున్ని నేనెందు [illegible] అని చెప్పగా దమయంతి తనలో దాను చిఱునవ్వు నవ్వుకొనుచు కొంతసేపు సిగ్గుచే నూరకుండి తర్వాత దానితో నిట్లనియె. "ఓపక్షిశ్రేష్ఠమా! ఆరాజుగుణములు నాకు నెఱింగించినట్లుగా నన్ను నారాజునకెఱింగించి నామీద కరుణగలిగియుండునట్లుగా జేయు" మని [illegible] ంసలన్నియు గుంపుగూడి నిషధదేశమునకు వచ్చి నలునికి దమయంతిరూపలావణ్యములను వర్ణించి చెప్పి యామెయందే ప్రేమకలిగి యుండునట్లుగా జేసినవి. ఈ వృత్తాంతము భీమరాజు దమయంతి చెలికత్తెలచే విన్నవాడై యుక్తవయస్సువచ్చిన తన కొమార్తెకు స్వయంవరమహోత్సవము చాటించి భూలోకంబునం గల యెల్లరాజులకు పత్రికలు [illegible] నిషధదేశమునకు జనుదెంచిరి.

అత్తఱి త్రిలోకసంచారియగు నారదమహాముని యి విషయంబెఱింగి దేవేంద్రలోకమునకు బోయి యింద్రాదులతో దమయంతీ స్వయంవరవైభవమును గూర్చి చెప్పెను.

క. నరసిద్ధసాధ్యవిద్యా
ధరసురకన్యకలకంటె దమయంతియ సుం

దరిదాని సుస్వయంవర
మపుడై వర్తిల్లుచున్నయది యిప్డు మహీశ.

క. అందులకు ధరణిగల నృప
నందనులెల్లను ముదంబునంబోయెడు వే
డ్కందనులోఁగయ్యమ్ములు
గ్రందుగ లేకున్నవారు కడు నెయ్యమునన్.

అదివినగా నింద్రాది దేవతలు భూలోకంబునకువచ్చుటకై దివ్యవిమానంబుపై నెక్కి యాస్వయంవరమునకే వచ్చు నలుని గని «ఓనలమహారాజా! ఇప్పుడు నీవు మాకు దూతవై యుండి దమయంతికి మారాకనుగూర్చి యెఱుగజేసి మాలో నెవరినైనను వరించి వివాహము చేసికొనునట్లు చేయవలయు» నని వేడుకొనిరి. అంతనలుడు దేవేంద్రాదులను జూచి «సురవరులారా! నేనును దమయంతీస్వయంవరము కొఱకు వచ్చియున్నవాడను. నన్ను మీరికార్యంబునకు బంపుట న్యాయమగునా? అని చెప్పి తనమనస్సులో «అన్యథా చింతితంకార్యం, దైవం అన్యత్రచింతయేత్» అనితలచుకొనుచు, అయినను నిది దేవహితము గావున దీనిని నెఱవేర్పవలయును. ఈడ్డము చెప్పతగదు» అని సురల చింతించుచు వారి యిష్టప్రకారము విదర్భకేగి దమయంతికి వారికోరికయును వారియుద్దేశమును చెప్పెను.

దమయంతి దీనిని వినిన తోడనే మనస్సునందు మిక్కిలివ్యసనముగలిగినదై నలునిజూచి «ఓరాజా! హంసచే నీవు

స్వయంవరమునకు వచ్చియున్నారుగదా! వారి యనుమతిని బొంది క్షత్రియస్త్రీలు స్వయంవరములో వరుని ఎట్లు వరింతురో యాలాగున అందఱు చూచుచుండగా వారి సమ్ముఖమున నిన్ను వరించెద” అని చెప్పియంపి స్వయంవరకాలమునందు వచ్చియుండు రాజులందఱు చూచుచుండగా తనచేతనున్న పుష్పమాలికను నలుని మెడపై వేసెను. అట్లు వేయగా

క. దేవతల సాధువాదము
లావిప్రాశీరవంబుతో బహుతూర్యా
రావంబులు చెలగెను బా
హావార రవంబుభోలె ననివార్యంబై.

అంత వివాహంబైన యాదంపతులను నింద్రుడు మొదలైన దేవతలు మెచ్చి వారిని నాశీర్వదించి పిమ్మట దేవలోకమునకు బోవుచుండగా కలి పురుషుడు వారికి నెదురుగా వచ్చుచు దనుయంతికి వివాహమైన సంగతి వారిచే తెలిసుకొన్నవాడై తన్ను నామె వివాహంబాడలేదని కోపించి నోటిపండ్లు పట పట యని కొఱుకుచు కండ్లు ఎఱ్ఱగా జేసికొనెను. నలుని దాయాదియైన పుష్కరునియొద్దకుబోయి యాతనిని నలునితో జూదమాడమని ప్రేరేపించి తాను నొక బ్రాహ్మణవేషము ధరించి పందెములను కపట కృత్యములచేత పుష్కరునికి అనుకూలముగజేయుచు నలుని యావద్ద్రవ్యమును రాజ్యమును ఓడునట్లు చేసెను.

ఆసమయమున దమయంతి తనపెనిమిటికి యపజయము గనుగొని ఆయన యనుమతింగొని యింద్రసేనుడను కొమారుని నింద్రసేనయను కొమార్తెను నొక్క తేరుపైనెక్కించి వార్ష్ణేయుడను సారధికి నొప్పగించి విదర్భనగరంబున తన తల్లిదండ్రుల యొద్దకు బంపెను.

ఇవ్విధంబున నలుడు కలిమాహాత్మ్యముచేత సర్వ సంపదలును రాజ్యంబును జూదమున నోడిపోయినవాడై యూరు వదలి భార్యతో వానిని ఎల్లజనులు చూచుచుండ «అవశ్య మను భోక్తవ్యం కృతంకర్మ శుభాశుభం" అనునట్లు అడవి కరుగబోయెను. అక్కడ వారిరువురు మూడు దినములుగా అన్నాహారములు లేనందుచేత మిక్కిలి యాకలిచేత పీడింపబడిన వారై ఇటునటు అల్లాడుచుండగా బంగారు రెక్కలచేత నొప్పునట్టి రెండుపక్షులు వారి సమీపమునకు వచ్చెను. అప్పుడు నలుడు వానిని బట్టుకొనుటకై తనకట్టుబట్టను వేసెను. తక్షణమే యవి యావస్త్రముతో గూడ ఆకాశమునకు ఎగిరిపోయెను. «అయిరాని కాలానికి పైబట్టను పక్షులెత్తుకొనిపోయెను» అను సామెతవలె వీరికట్టి దశ సంభవించెను.

పిమ్మట నలుడు పతివ్రతాశిరోమణియగు తన భార్య గట్టిన చీరలో సగముచించి తనకు పైబట్టగా జేసికొని సంతోషముతో తన్ను వెంటబడి నడచి వచ్చుచున్న దమయంతిని జూచి «ఓయిందుముఖీ! నీవేల యీ యడవిలో నాతో కష్టపడు

చున్నావు? సీత [illegible] నీవెనను సుఖముగా నుండ [illegible] అని చెప్పెను. అప్పుడు ఆమె పట్టరాని దుఃఖముతో [illegible] చెప్పుచు మాటల [illegible] తనుబ్బొరకు ధైర్యము తెచ్చుకొని [illegible] మనోనాథునితో నిట్లనియె. “నాథా! [illegible] అయినను నా [illegible] విన్నపము వినుడు.

తే. [illegible]
[illegible] భాగ్యము [illegible]
[illegible] యున్న [illegible]
[illegible] పలుస్సను [illegible]

క. [illegible] నా
[illegible]
[illegible]
[illegible] భాగ్యము [illegible] సుఖంబుల్.

[illegible] భాగ్య [illegible] స్తి [illegible]” [illegible] సంతోషము గల్గించుట [illegible] భాగ్య [illegible]

చ. [illegible] భూషల [illegible] శ్రీయు [illegible]
[illegible] భూషణాంబర [illegible]
[illegible] యశోంబ
[illegible] యున్న [illegible]

[యు

గీ. కరముదుఃఖపడిన గానియొక్కింత సౌ
ఖ్యంబు ధర్మగతియు గలుగఁ జెందు
జూడ నబల భర్తృ శుశ్రూషఫలము సం
తతసుఖంబు గలదు ధర్మవాదవు.

క. ధని యధనుఁడుఁరూపసి గొ
ప్పనివాఁ డువివేకి మూఢభావు డరోగుఁ
డనుగతరోగుడనక యం
గన పతి బాటింపవలయు గల కాలంబుఁ

స్త్రీలకు పతియేదైవము, పతియేనోము, పతియే తీర్థంబులు, పతియే సమస్తధర్మంబులు మఱియు ధనముగలవాఁడు, ధనములేనివాఁడు, అందగాఁడు, అందములేనివాఁడు, తెలివిగల వాఁడు, తెలివిలేనివాఁడు, రోగములేనివాఁడు, రోగి, అను భేదము లేక యాఁడుది మగనిని సదా అనుసరించియాదరింపవలయును. ఆతనికి సంభవించు సుఖదుఃఖములను తానును అనుభవించ వలయును. అట్టి యాఁడుదియే కులాంగన, పతివ్రత, యనబడును. కావున నిన్ను విడిచిన స్వర్గంబైన నాకు సౌఖ్యంబు కానేరదు. దేహముతోడ నీడ యున్నట్లు నీతోడనుండి యెట్టి కష్టములు వచ్చినను వానిని సుఖములుగా భావింతును. నిన్నువదలి యెట్టి సుఖములుకలిగినను కష్టములుగా తలతును. కాబట్టి నిన్ను ఎన్నఁడును వీడను" అని చెప్పగా వారిరువురు ఒకటిగా చేరి నడచి నడచి మార్గశ్రమచేత నడవలేక యొకచావడి కనబడగా నందు పండుకొని నిద్రించిరి.

తర్వాత దమయంతి యెటుబోవుటకును దోచక యో చించుచుండ గొందఱు వర్తకులు చేదిపురంబునకు ఆమార్గం బుగా బోవుచుండిరి. వారిని తోడుగా నిడుకొని యామెయు చేదిపతియైన సుబాహుపురంబునకు బోయి యచట రాణి మాతయొద్ద సైరంధ్రీవ్రతమున కాలము గడపుచు వచ్చెను. అట నలుండు దమయంతిని వదలి యరణ్యమున బోవుచుం డగా అగ్నిజ్వాలలనడుమ జిక్కుకొని నన్ను కాపాడుము, నన్ను కాపాడుము అని మొఱబెట్టుచున్న కర్కోటకుడను నాగ నాగుబామును చూచెను. అప్పుడు దాని యవస్థను జూడలే నలుడు దానిని బైటికిదీసెను. అదియు గాపాడబడిన పిద వానిని గఱచెను. ఆక్షణంబున నలుడు వికృతరూపుండయ్యె కర్కోటకుండు ఆనలుంజూచి "ఓ రాజోత్తమా! నీవు నాచే కఱవబడినందుకు చింతపడవలదు. నిన్ను నితరులు ఎఱుం కుండుటకై యిట్లు చేసితిని. నాయొక్క విషము నీదేహంబు నున్నంతకాలము నీకు విష రాక్షస పిశాచ శత్రుభయంబు లేదు. నీకు ఎప్పటివలె రాజ్యవిభవము కలుగును. నీకు ఎప్పు డు నిజరూపము గైకొన నిష్టముగలదో అప్పుడు నన్ను దలచి నీవస్త్రంబు నీకు లభించుటయేగాక నీ నిజరూపమును ప్రాప్తి యగును." అని చెప్పి మఱియు నిట్లనియె

సైరంధ్రి :—పతివ్రతాధర్మమును కాపాడుకొనుచు రాజగృహంబున పనిచేయుచున్నట్టి యాడుది.

అయోధ్యా పట్టణము నేలుచున్న ఋతుపర్ణ మహారాజు నకు బాహుకుండను పేరుతో సారథివై యుండుము. నీవతనికి అశ్వహృదయ మనువిద్యనిచ్చి యతనిచేత అక్షహృదయంబనువిద్య జేకొనుము" ని చెప్పి కనబడకపోయెను. అంత నానలుడు కర్కోటకుడు చెప్పినప్రకారము అయోధ్య కేగిఋతుపర్ణునెడ బాహుకుండను నామమునతో అశ్వములను బాలించువాడుగాను, అన్నసంస్కారంబులు సేయువాడుగాను నుండెను.

అయ్యెడ భీమరాజు తనకూతురు, అల్లునును రాజ్యనాశంబొంది యక్కడక్కడ తిరుగుచు కష్టపడుచున్నారని చారులవలన విని మిక్కిలిదుఃఖించి అతి సమర్థులైన బ్రాహ్మణోత్తముల రప్పించి వారల నానాదేశంబులవెదక నియోగించి వారున్న చోటు కనవచ్చినవారికి వేయిగద్యాణములును, వారల దోడ్కొని వచ్చువారికి వేయి ఆవులనిత్తునని చెప్పిపంపెను. అట్లు వెదకబోయినవారిలో సుదేవుడను బ్రాహ్మణుడుమాత్రము చేదిపురంబగు సుబాహు పట్టణమునకుబోయి సునంద యను రాజకన్యకతో గూడియున్న యద్దమయంతిని సూక్ష్మలక్షణములచేత నీమె భీమరాజుకూతురుగ నుండవచ్చునని నిశ్చయించి యామెనుజూచి, "అమ్మా! నేను విదర్భాపురమునుండి వచ్చినవాడను నాపేరు సుదేవుడు. భీమరాజు మీయిద్దరిని వెదకుటకు ననేక బ్రాహ్మణులబంపెను. నాపుణ్యవశముచేత నిను జూచునట్టిభాగ్యము నాకు కలిగినది. నీవృత్తాంతమును దెలియ

జేసినయెడల నీతండ్రికి నెఱింగించెదను" అని చెప్పఁగా నకోమలి కన్నీరు చోటచోటంగారఁ వెక్కివెక్కి యేడ్చుచు నచటివారిక్షేమం బడుగుచుండ సునంద యీ వృత్తాంతమును రాజమాతకు నెఱింగించెను. అంతరాజమాత సుదేవునొద్దకువచ్చి యాతనివలన దమయంతి తనతోడబుట్టువు కూతురని యెఱిగినదై యామెను మునుపటికంటె మిక్కిలి ప్రేమతో నాదరించుచువచ్చెను.

కొన్నాళ్లయినపిదప దమయంతి రాజమాతతో "అమ్మా! నాదు తల్లిదండ్రులను జూచి బహుదినములాయెను. ఇపుడు వారలను జూచునట్టి కోరిక నాకు గలిగియున్నది. కావున నేను విదర్భకు పోవలయును" అనగా నామె బంగారుతోను రత్నములతోను చేయుబడిన పల్లకి ఒకటి సిద్ధపరచి యందుదమయంతిని గూర్చుండబెట్టి పరివారమును సమకూర్చి యామెతోజేర్చి విదర్భకు బంపెను. అచటచేరి దమయంతి బంధుమిత్ర జనంబులతో కలిసియుండినప్పటికిన్ని నక్షత్రములతో నిండియున్నను చంద్రుడులేనిరాత్రి యెట్లు కాంతి లేకయుండునో యట్లు పతియొక్క వియోగముచేత కాంతిహీనయై వేళకు అన్నము భుజింపక చిక్కినదై మాసినబట్టను కట్టుకొని శరీరసుఖంబుల నేడియు గోరక తన తల్లితో రహస్యముగా తనపతిని వెదకించవలయును, లేనియెడ ప్రాణము విడుచుచున్నాననిచెప్పెను. తల్లియు భీమరాజుతో నీ సమాచారము తెలియపరచెను. అంత నతడు నిపుణులగు బ్రాహ్మణుల

రప్పించి నలుని వెదకుటకై పంపెను. వారితో దమయంతి ప్రత్యేకముగ రాజసభలయందు నీరీతి చెప్పుమని చెప్పి పంపెను.

సీ. సత్యనిత్యుండవు సతినింతివర్జించి
దాని వస్త్రార్థంబు దఱిగి నీవు
పరిధానముగఁజేసి పాడియేపోవంగ
భార్యభర్తయు నాఁగబరగుధర్మ
మదిమిథ్యయయ్యె నీయందు నీకిట్టి ని
ర్దయబుద్ధిచేకొనదగునె యట్టి
సాధ్వికి గరుణాప్రసన్నుండ వగుమని
యెల్లచోఁబలికిన నెవ్వఁడేని

ఆ. పలుకుబడఁగ నోడి ప్రతివచనంబిచ్చు
నతఁడనలుఁడు గాఁగ నతిముదమున
నెఱిగి నన్నునతని కెఱిగించి తోడ్కొని
రండు రానినాఁడు రండెఱింగి.

ప్రాణముతో సమానురాలగు భార్యను అడవియందు నిద్రించుచుండగా విడిచిపెట్టి దాని వస్త్రములో సగముచించి కట్టుకొని చెప్పక పోయినట్టి నలునివంటి కఠినహృదయు లెవ్వరైనా కలరాయని యెల్లచోట్లను బలుకుడు. అనగా వారును ప్రతిరాజసభయందు నాలాగుపలికి యుత్తరంబు వడయక మరలివచ్చి విదర్భాపురంబు జేరిరి. అట్లువచ్చినవారలలో పర్ణా దుడను విప్రుండు మాత్రము దమయంతి కిట్లనియె. అమ్మా

అయోధ్యానాథుండగు ఋతుపర్ణ మహారాజు పరిచారకులలో నొకడు పొట్టివాడు, బాహుకుడని పేరుగలవాడు, వంటచేయుటయందును అశ్వశిక్షయందును అతి సమర్థుడు, నీవు చెప్పినట్టి మాటలను నేను ఋతుపర్ణుని సభలో చెప్పుచుండగా నన్ను రహస్యముగా పిలిచి "పురుషులయందు దైవవశంబున దోషంబులు గల్గిన వాని సహించునేని నయ్యింతి యిహపర లోకములను రెండు లోకంబులందును సౌఖ్యంబు లనుభవించును" అని మఱియేమియు పలుకక యరిగెను. అనగా నతండే నలుడుగానుండవచ్చునని యామె తలచి తన్ను పూర్వము సుబాహు పురంబున కనిపెట్టిన యా సుదేవుని రప్పించి వానితో నిట్లనియె.

బ్రాహ్మణోత్తమా! నీవు మునుపున న్నెలాగు కనిపెట్టి యిచటికి తెచ్చితివో యాలాగే అయోధ్యా నగరంబున కేగి ఋతుపర్ణునొద్ద విదర్భరాజు నలునిగానక రేపు దమయంతీ ద్వితీయ స్వయంవరము సేయదలచి యున్నాడని చెప్పుము. అనగా నాతడు అయోధ్యకు వెళ్లి ఋతుపర్ణునితో నట్లు చెప్పెను. అంత ఋతుపర్ణుండు బాహుకుని పిలిచి "రేపు దమయంతీ స్వయంవరంబు జరుగుచున్నదట. కావున నే నతి శీఘ్రములో విదర్భకు వెళ్లవలయును. నీవు నేర్చిన యశ్వశిక్ష యను విద్యయొక్క సామర్థ్యమును ఇప్పుడే చూపవలయు. ఒకదినములోపల నచటికి రథమును తీసుకొని పోవలయును" అని చెప్పగా నలుండు రెండు గుఱ్ఱములను గట్టిన యొక తేరు

సిద్ధపరచి రాజుగారి నెక్కించుకొని వార్ష్ణేయుని వెంటబెట్టు కొని, నది యనియు, పర్వతం బనియు, అరణ్యం బనియు, పట్టణం బనియు, గ్రామం బనియు వృక్షంబనియు వివరమేర్ప డకుండునట్లుగా మనోవేగము, వాయువేగము, అన్నట్లు తోలు కొని పోవుచుండెను. ఋతుపర్ణుడు దీనినిజూచి మిక్కిలి యా శ్చర్యపడి యిప్పుడు రథము తోలునట్టి బాహుకుడను వాడు నలుడుగానుండవచ్చునని తోచెడిని. ఏలయనగా నతడుదప్ప మఱియొకడు ఇంత వేగముగా దోలువాడు లేడు. కొన్ని లక్షణం బులచేత నితడు నలునిబోలియున్నవాడు. అయితే యితనికి నీవికార స్వరూపము ఏలకల్గెనో తెలిసినదికాదు. అని యో చించుచుండగా తనపైనుండు వస్త్రమొకటిక్రింద జాఱిపడెను.

ఋతుపర్ణుడు తత్క్షణమే బాహుకునిజూచి నా పైవస్త్ర ము దిగువపడినది. వార్ష్ణేయుడుపోయి దానిని దెచ్చునంతవఱకు రథము తిన్నగా పోనిమ్మనెను. అనవుడు బాహుకుండు ‘‘అయ్యా! మీ పైబట్టపడిన చోటికి నిచటికి నొక యోజ నంబునకంటె నెక్కువదూరమున్నది. దానిని దెచ్చుట సాధ్యము కానేరదని చెప్పెను. అంతలో నా తేరు అనేక దేశ ములు, వనములు, గిరి దుర్గంబులు గడచి వచ్చినది.

అప్పుడు ఋతుపర్ణుండు మిక్కిలి దట్టమయిన కొమ్మల చేతను, ఆకులచేతను, పుష్పములచేతను, పండ్లచేతను, నిండి నదైనయొక తాండ్రచెట్టును జూచి బాహుకునితో నిట్లనియె.

ఆ. ఎల్లవారు నెఱుగ రెల్లవానిని భిన్న
విషయు లెల్లవారు విద్యలందు

దొలఁగకే నెఱుంగుదును దృష్టిమాత్రన
సకలమైనవస్తు చయముసంఖ్య.

బాహుకుడా! ఈ చెట్టునంగల యాకులు, పువ్వులు, పండ్లు వేత్వేఱుగా లెక్కపెట్టి నేను చెప్పెద జూడుమని లెక్కపెట్టి యిన్నిన్నిగలవని చెప్పిన బాహుకుడు రథమునిల్పి యాచెట్టును క్రింద త్రోసి ప్రత్యేక ప్రత్యేకముగ లెక్కపెట్టగా నట్లేయుండెను. బాహుకుడు ఆశ్చర్యపడి యీవిద్య నాకుపదేశింపవలయునని యడిగిన ఋతుపర్ణుండిట్లనియె.

క. ఇది యక్షహృదయ మనగా
విదితంబగు విద్యదీని విధ్యుక్తముగా
మదినెఱుగునరుడు సంఖ్యా
విదుడగు దుష్కృతకళంక విషముక్తుడగున్.

ఇది యక్షహృదయమనువిద్య. దీని నెఱిగినదాని చేతనే యెవడుగాని సంఖ్యాజ్ఞానము తెలిసినవాడై పాపము వలనను నిందవలనను విషమువలనను విడువబడినవాడగునని యావిద్య నతనికి నుపదేశించెను.

అంత నావిద్యయొక్క మహిమచేత బాహుకుడైన నలునియందు ప్రవేశించియున్న కలిపురుషుడు విషము గ్రక్కుచు నాతని శరీరమునుండి బయలువెడలి యతని ననుజ్ఞ గొని వెళ్లిపోయెను. తర్వాత ఋతుపర్ణుడు, వార్ష్ణేయుడు, నలుడు వీరు ముగ్గురును రథంబెక్కి విదర్భకుం జనిరి.

దమయంతి యారథధ్వని వినియిది నలుని రథముగా నుండ వచ్చునని తలచి యానందించి కేశినియను చెలికత్తెను పిలి

“ఓయింతీ! దమయంతి వచ్చువారలలో ఋతుపర్ణుడు అయోధ్యారాజనియు వార్ష్ణేయుఁడు సారథి యనియును వింటిని. బాహుకుండను వాడెవ్వడో తెలియలేదు. వాని వృత్తాంతమును సవిస్తారముగ నెఱిగి రమ్మ” ని నా కేశిని బాహుకుని యొద్దకు పోయి దమయంతి నీక్షేమంబడిగిరమ్మని నన్ను బంపెను. నీ వెవ్వడవు? ఇరదుల కేమి కారణంబున వచ్చితి వన దానికి బాహుకుండిట్లనియె.

అమ్మా! నేను ఋతుపర్ణమహారాజుగారి రథము తోలువాడను. ఆయన యొక్క దినంబులో విదర్భాపురంబునకు బోవలయునన నయోధ్యనుండి బయలువెడలి నూఱు ఆమడలు త్రోవనడిపి యిచటికి వచ్చితిని. అదివిని కేశిని మరల నిట్లనియె. అయ్యా! అడవిలో నిద్రపోవుచున్న దమయంతిని బాసి దాని చీరలో సగముగోసి కట్టుకొని నలుడు ఎటకో పోయెను. అది మొదలు ఆమె యామలిన వస్త్రమునే కట్టుకొని భూమిని పడకగా జేసికొని యున్నది. అని యిట్లు చెప్పుచుండగా నతడు కన్నీరు మున్నీరై పాఱ నేడవసాగెను. అంత కేశిని దమయంతియొద్దకుబోయి యీ తెఱం గెఱింగించగా నామె కేశినితో నలుడు ఋతుపర్ణునియొద్ద వంటచేయుచుండె నని కూడ వింటిని. ఆవిషయం బెఱింగిరమ్మని యింకొకతూరి యా చెలికత్తెను బంపెను. అదియు నలునికడ కేతెంచి దమయంతితో నిట్లనియె.

సీ. వినవమ్మ తృణముష్టి గొనివాడు వీచిన
నందగ్ని యుదయించి యందువంట

లమరు నంతకు నింధనము లపేక్షింపక
యడుగక మండుచునుండు మఱియు
గడకతో నంజుళ్లు గడుగంగనమకట్టి
జలమపేక్షించుడు సంభవిల్లి
కుంభములు నిండి దివ్యాంభః ప్రవాహము
క్షయమగుచుండు నా తేఁ-ణముచూడ


ఆ. నతని కరతల ద్వయాంచ మర్దితముళై
కందియును మహా సుగంధకుసుమ
తతులు దొంటియట్ల తమకంపు వీచుచు
యుండు నతని తేజ మున్నతంబు.

అతని చరిత్రంబు మిక్కిలి యద్భుతము. అతని ... మరియొ చెప్పవలయును. అతడు వంటచేయునప్పుడు ... తెచ్చుకొనుటలేదట. కట్టెలు అపేక్షించుటలేదట. పిడికెడు గడ్డిని చేతబట్టి ఒకసారి విసరినట్లయితే అది మండుచు వంట పూర్తియగునంతవఱకు మండుచుండునట. జలముకోరిన ... పాత్రంబులు నీటితో నిండియుండునట. పుష్పములు అతని చేతులతో చక్కగా నలపబడినప్పటికిని వాడిపోవట. ... ఱి వాసనచెడదట. అనగా నద్దమయంతి యాతడు వండిన ... కమును దెప్పించి దానిని రుచిచూచి తప్పక యాతండు నలుడని నిశ్చయించి తనతండ్రికి తెలియపరచి వానిని రప్పించిన వాని తో నామె «మనుష్య సంచారములేని వనమునందు ... నిద్రించుచున్న దానిని, అగ్ని దేవత యెదుట వివాహంబాడిన దానిని, దేవతలనుగూడవదలి నలుని వరించినదానిని, పుత్రి

నతియైయున్న దానిని, పతియేగతియని భావించియున్న దానిని, పతివ్రతయై యున్న దానిని కొంచెమైనను కనికరములేకయుం టరిగా నలునివలె విడిచిపెట్టినవారు ఈలోకమునందెవ్వరు లే రుగదా!" అనుగా నతఁడుకన్నీరు చోట చోటం గార నేడ్చు చుండెను. అప్పుడు సమస్తజంతువులకుప్రాణభూతుండయి యం తర్యామియగు వాయుదేవుండు ఎల్లవారును వినునట్లుగా నా కసంబుననుండి నలునితో నిట్లనియె.

"మనిషధేశ్వరా! పరమ పతివ్రతయగు నీ దమయం తిని సూర్యుడు, చంద్రుడు, నేనును మూడు సంవత్సరంబు లుగా కాపాడుచుంటిమి. ఈమె స్వప్నమునందైనను అన్యు లను దలచినదికాదు. ఈమె చరిత్రము నిర్దోషమైనది. నిప్పు లకు చెదలు పట్టునే? అలాగు ఈమె పరిశుద్ధమైన నడవడిగల స్త్రీ. కావున నీవు సంశయింపనక్కఱలేదు. కైకొనుము" ని చెప్పినయంతనే దేవతలు సువాసనగల పారిజాత పుష్పవర్షం బులు కురిసిరి. సురదుందుభినాదములు మ్రోసినవి. భూజనంబు లెల్ల సద్గుణయంతి సుశీలంబున కాశ్చర్యపడి పలుతెఱంగుల స్తుతింపసాగిరి. అంత నలుడు మిక్కిలి యానందమును బొందిన వాడై కర్కోటకుని తలంచెను. వెంటనే యతఁడు నలుని పై బట్టను తెచ్చియిచ్చెను. దానిని నలుడు ధరించి పూర్వము నున్నవిధముగ నిజరూపమును దాల్చెను.

పిదప దంపతులు అన్యోన్యప్రేమగలవారై వెలుంగు చుండ భీమరాజు సంతోషించి తన దేశంబునం గల దేవాల యంబులందు విశేషపూజలు సేయించి యక్కడక్కడ నుత్స



శ్రీ

సువ్రతనిర్వచనము.

ఇది

రామచంద్రపుర వాస్తవ్యుడు పెదపాటి వెంకటాచలపతిగారి

జ్యేష్ఠపుత్రుడు

వెంకటరమణయ్యగారిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

రాజమహేంద్రవరము.


శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1914.

[వెల 0—4—0
పోస్టేజి గాక.





PREFACE.

THE aim of this little book is to instruct the youths of either sex in character and conduct knowing it myself that the same plot presented in prose would be more easily digested, I purposely set myself to the task of presenting it in poetry with a view to clear youthful minds from the false but natural dislike and disinclination for poetry for which the difficulty of the style and the too much sublimity of the plot in most of the poetical works in our language are responsible.

The style is purposely kept simple and the plot plain and familiar; and I hope it will not fail to nourish the Moral seedlings of their minds. It is at the encouragement of many of my friends that I venture to present this to the public.

I take this opportunity of thanking my brother-in-law Mr. Tantravahi Chalapati Row who interested himself in this book, encouraged me and helped me in getting this printed.

Any proper and appropriate suggestions are thankfully taken for the Second Edition.

P. V. Ramanaiah.

IT is with feelings of great joy that I give out my opinion, that 'Suvrata' written in telugu verse by Mr. P. V. Ramaniah of Kota-Ramachendrapuram, is an excllent book and teaches good moral to both the sexes.

It seems the said author has apparently succeeded in finishing out his work in simple and plain telugu, so that girls too of moderate primary education can go through it.

I would wish the book to be seen in the hands of every educated person in the telugu country and some of the verses are particularly so instructive that they are worth getting by heart.

(T. C.)

శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

కం. శ్రీపరమేశ్వరమదిలో
బ్రాపై యుండంగఁ గోరి ప్రమదముతోడన్
బాపముల బాపుసుచరిత
నేపారగ వ్రాయనిప్పుడెంచితినిదగన్. 1

చ. చదువఁగలేదు గ్రంథములఁ జాలఁగ బ్రాజ్ఞుఁడగానువిద్యలన్
జదువఁగలేదు వ్యాకరణ శాస్త్రమునించుక యేనినెప్పుడున్
బదముల యర్థమేని మదిఁబాగుఁగనేర్చిన వాఁడఁగానునా
మదినెలకొన్న యీప్సితము మాటలచేఁదగఁ దీరునేభువిన్. 2

ఉ. చింతిలనేల నామదిని జిక్కనిపాలను నీరముండినన్
జెంతనుజేరి హంసమది జేకొని పాలె గ్రహించురీతినా
నెంతటిదోషముల్గనిన నించుకయేని గణింపకుండి మ
న్నింతురుగాక సువ్రతను నీతిపరుల్దగ నిర్మలాత్ములై. 3

——*గణపతిస్తుతి*——

చ. ఘనతరమైన భక్ష్యములు గావలె నన్నను నుర్విలోపలన్
జనములు యెల్లరుం దనకుఁ జాలరు నీయగనంచువారికిన్
దనివిని పూర్వ నుండ్రములు దద్దయుఁ బ్రీతి భుజంచువేల్పునా
గణపతిఁ గొల్తునెల్లపుడు గాఢతరంబగు భక్తితోడుతన్. 4

——*సరస్వతీప్రార్థన*——

చ. తనపతి పద్మసంభవుఁడు ధాత్రిసృజించెడు పూనికెప్పుడున్
దనువునుబ్రాణముల్ బ్రజకుఁ దద్దయుబ్రీతి నొసంగుచుండఁగా

ఘనమగు వాక్కులన్ మరియు గౌరవనీయములైన విద్యలన్
బనివడి నిచ్చునా చెలువ భారతిఁ గొల్తు సతంబు భక్తితోన్.

—*సుకవిస్తుతి*—

చ. నవరసపూరముల్ ఘనజన ప్రజమోదదమై వెలుంగుచున్
గవిజన మాననీయ మయి కంజదళాక్షు చరిత్రమైన భా
గవతము దారచించి తగఁ గాంచె నెవండిల సుప్రసిద్ధియా
కవివరు బోతనార్యు మదిగాతుక మొప్పగ బ్రస్తుతించెదన్.

ఉ. పంచమవేదమై న్పరగు భారతముల్ రచియించి కీర్తులన్
గాంచు కవిత్రయంబు మరి గౌరవనీయులు భాస్కరాదులన్
మించిన కీర్తి కాములయి మేదిని నొప్పు కవీంద్ర వర్యులన్
సంచితభక్తి నేఁ గొలుతు సంతసమొప్పగ నెల్లవేళలన్.

—*పితృదేవతాప్రార్థన*—

సీ. పరలోకసౌఖ్యమే ప్రాధాన్యముగ నెంచి
పరమ భక్తి నిమహిఁ బరగువాఁడు
చిత్రలేఖనమాది శృంగారజనక మా
విద్యలెల్లను నేర్చి వెలయువాఁడు
సహజమౌ పాండిత్య జనితాంధ్ర సుకవిత్వ
ధారను గురియు సవార్యఘనుఁడు
ప్రభువంచనములేక బ్రజలబాధించక
కరిణీకమున మెప్పు గన్నవాఁడు

తే. గీ. పరమపావన పెదపాటి వంశజుండు
కొమరుమిగుల శ్రీవత్స గోత్రనుతుఁడు
వేంకటాచల నామక విశ్రుతుండు
నాదుజనకుండు వాని నేనాత్మ గొలుతు.


—*కృతి*—

సీ. ఏమానినీమణి యెలమిని శివుదల
నక్కజంబుగ నాట్యమాడఁగల్గె
ఏమానినీమణి యిలను నాగ్యులకొసఁగె
నన్నపానాదుల గన్నపేర్మి
ఏమానినీమణి యెల్లయఘములఁబాపి
బరిశుద్ధులుగఁ జేయు ప్రజలనెల్ల
ఏమానినీమణి యెచట గన్పడినచో
బ్రహ్మాదిదేవతల్ బలవరింతు

తే. గీ. దట్టిపావని పేరుచే సవతరించి
కన్నవారికి దనుదెచ్చు కున్నవారి
కెంతొకీర్తిని దెచ్చి దా నంతలోనె
భువినిబాసిన తోబుట్టు బుద్ధినిల్పి.

సీ. ఎవనిపై నీభువి యెల్లవస్తువులతో
నిల్చియున్నదొ జూడ నిరవుగాను
ఎవనిపై విష్ణువు యెల్లవేళలయందు
బవళించి యుండునో ప్రాభవమున
ఎవని గరళకంఠుడు చెలమితో ధరియించె
శంకాన్వితుడు గాక గంకణముగ
ఎవని సుత్రామాది యెనమండ్రు దిక్పాలు
రెలిమితోఁ బూజింతు రెల్లయపుడు

తే. గీ. నట్టి వేల్పుని పేరుచే నమరిభువిని
జేసినామంబు సార్థము జిరుతనాడె
దివికి నేగినదాడు సతీలలామ
కమ్మ మన్నాడ సగ్రింథ కృతిని పేర్మి.





శుభమస్తు-అవిఘ్నమస్తు.

సువ్రత.

కథాప్రారంభము.

ఆ. వె. భువికినెన్నగాను భూషణంబై యొప్పు
మధురనగర మొప్పు మహిమఁజెలఁగి
దానిఁబొగడఁదరమ ధాత్రకైనను బన్న
గేశుకైన గాదఁ దెంచిచూడ.

సీ. ఎచ్చోటఁజూచిన నెలమి నేత్రములకు
బర్వంబొనర్చెడు భవనములును
ఎచటకేగినగాని నచటఁబొల్పరిగించు
గానంబు సల్పెడు కంఠములును
ఏనాఁకనేగిన నానంద నతులిత
రమణీయసుమవన రాజములును
ఏదిక్కునకుఁజన నాదక్కె గాన్పించు
సలిలపూర్ణములు గాసారములును

తే. గీ. గలిగి చెలువొందునప్పురి కాంతకైన
జనముగాదమ్మ విధవాత్రిత దాటగాను
నెంత రమణీయతప్పెమెస నేమిఫలము
గలదు విధవాసిప్పటుసఁ గఠినమైన.

తే. గీ. దానిఁబాలించు ప్రభువు కందర్పు ననుఁగు
దాసుడై యుండి యప్సర తరుణులందె
విసుగులేకయుఁ బ్రొద్దెల్ల వేళలందు
దృష్టినెలకొల్పి రాజ్యంబు నష్టమొందె. 3

ఆ. వె. అతని సహచరులిల నఘములకోడరు
సత్యమలిన వారు సహ్యపడరు
నెలతల వెదకంగ నిపుణులౌ వారలు
ద్రోహచింతలకు బహూహాపరులు. 4

కం. అప్సరజనముల్లు వారల
నెప్పుడుఁ గన్గొనిన మదిని నెంచినయంతన్
సర్పంబుఁజూచి భీతిలు
కప్పలకై వడిని (వడిని) గాసిలునకటా. 5

కం. వారల సాహాయ్యముచేఁ
గ్రూరుండౌ నృపుఁడుమిగులఁ గుటిలాత్ముండై
సారంగ నయనలందర
నేరుపుమై భంగపరుచు నీచుండుదగున్. 6

చ. కలఁకొకవిప్రుఁడాపురినిఁ గామునిరూపము గొన్నవాఁడు స
త్కులజుఁడు నీతికోవిదుఁడు కూరిమినేర్చినవాఁడువిద్యలన్
విలసితసత్ప్రభావమున విశ్వమయున్ననుగొన్నవాఁడు స
త్కలితయశో మహావిభవ కాంక్షసమన్విత చిత్తుఁడిత్తరిన్. 7

శా. వేదంబే పరసాధనంబనుచు నావిప్రుండు లోనెంచుచున్,
వాదించు న్దగబండితోత్తములతో వాంఛాపరిపూర్ణంబుగన్
సాధింపం గనునూహసేయు మదిలో సారాంశమేప్రొద్దునన్.
బోధించు న్దన శిష్యవర్గముల కాబుణ్యాత్ముఁడయ్యంశమున్ 8

సీ. ఆతనిభార్య యత్యంత గుణోపేత
చిత్తశుద్ధిని గుణశీల సీత
రూపయౌవనముల రూఢిగా రతికాంత
వికచాబ్జనేత్రి యవ్విప్రకాంత
గానాదివిద్యల గమలాసనునిరాణి
సరసభాషిణి భూమిసురునిరాణి
పతిబాయకన్నెడి సువ్రతమున శివురాణి
పరులన్నలను విప్రవరునిరాణి
గీ. అట్టిగుణవతి తనకు నర్ధాంగలక్ష్మి
యగుట కెంతయు భూసురుం డాత్మలోన
సంతసించుచు నుండును జింతలేక
లచ్చిమగనినిగనిన బ్రహ్మాదు భంగి. 9
సీ. భూతదయయెజూడ బుణ్యమార్గంబని
యెంచి మన్ననజేయు నెల్లజనుల
సత్యంబె పరలోక సాధనంబనియెంచి
యనృతంబులెప్పుడు నాడనోడు
పతిభక్తియేయిల సతులకు నర్హమౌ
వ్రతమనిగొల్చును వరునినెపుడు
శుచియె దరుణులకిల శోభాప్రదంబంచు
బరిశుద్ధముగనుంచు భవనమెల్ల
గీ. నట్టి సుగుణంబులకు నిల నాటపట్టు
నాఁగవిలసిల్లు నయ్యెలనాగ బుడమి
కాంతుఁడొకనాఁడు గన్నులఁ గాంచి యెడలు
మరచి గతచేష్టుఁడయ్యె నవ్విరహమునను. 10

ఆ. వె. అత్తఱిఁ దనమిత్రులందఱి రావించి
యుచితపీఠములపై నుండఁజేసి
యెఱుకఁజేయఁదొడఁగె నీగతి నవ్విప్ర
కాంతఁ దానుగనుట గ్రమముగాను. 11

చ. కనుఁగొనినాఁడ విప్రకుల కాంతనొకర్తుక మిత్రులార నా
మనమున నెంచిచూడ జితమన్మథులైన మునీంద్రవర్యులన్
మనముహరించి దాసులుగ మాటలచేతనె జేయజాలు నా
మనముహరించుటద్ది యణుమాత్రముగాదె? సతీలలామకున్. 12

ఉ. ఏమహనీయుఁడీయువతి కెన్నఁగఁ దండ్రియొ తల్లియెవ్వతో
యేమహనీయు లీలలన కేర్పడ సోదరులై జనించిరో
యేమహనీయ సీతధుణి యెంచి వరించెనొ బ్రాణనాథుగా
నామహనీయు లియ్యలను నారయ నెంతటి భాగ్యవంతులో. 13

చ. తపమొనరింపఁగావలదె ధాత్రి సృజించెడి ధాతయైన బల్
దపమొనరింపఁగావలదె ధారుణిఁబోషకుఁడైన విష్ణువున్
దపమొనరింపఁగావలదె ధాత్రివినాశకుఁడైన సాంబుఁడుం
విపులమృగాయతాక్షి నరవిందముఖిం దగజెట్టఁబట్టఁగన్ 14

తే. గీ. దానిఁగూడంగవలెనన్న తలఁపునాదు
మనమునను నాటి విరహాగ్ని జనకమయ్యె
గాన మీరలు నాయెడఁ గరుణతోడ
నూహ నెద్దేనిఁజేయుఁ డాయువిదఁగూర్పఁ. 15

తే. గీ. రాజ్యమేలను ధనమేల భోజ్యమేల
జీవన మదేల దేహంపు జీవయేల
దావిలేసట్టి కుసుమముల్ గావెతలఁప
విడుతు నన్నిటి నక్కాంతఁ బడయకున్న. 16

క. అని విని సఖులావిభునెడ
ఘనమౌ స్నేహంబుఁదోఁపఁ గలుషములేకన్
మన మలరఁ జేయనిట్టుల
వనితను దెచ్చెదమటంచు వాక్రుచ్చి రొగిన్. 17

ఉ. చూతువుగాక మామహిమ సూర్యతనూజుఁడు నడ్డువచ్చినన్
భీతిలజేయఁజాలు నలభీముఁడు దానట నడ్డువచ్చినన్
శీతకరానను న్స్వశమువజేయఁగఁ బార్థుఁడు నడ్డువచ్చినన్
భీతిలఁజేసి తెచ్చెదము భీరులమంచుఁ దలంచితేసఖా. 18

క. కుందంగవలదు నీవిక
సందియ మించుకయులేక చయ్యన మేమా
యిందుముఖిఁ దెచ్చి నిన్నిక
బొందంగాఁ జేతుమయ్య భూవర వినుమా. 29

తే. గీ. నీదుకోర్కెను దీర్పంగ నేరకున్న
జన్మమేలను మాకిక జావుమేలు
దెచ్చివారము కాంతను దేకయున్న
జచ్చువారము నమ్ముము జనవరేణ్య. 20

కం. అనిపలికిన భూమీశుఁడు
వనితారత్నంబు దనకు వశమయ్యెగదా
యని సంతసించి వారలఁ
జనుమనెఁ ద్వరలోనె కోర్కె సఫలముజేయన్. 21

ఉ. వారలనంపి భూవిభుఁడు వాంఛలుదీరగ నాత్మలోన నా
చారుమతిన్ సుభాషిణిని జంద్రముఖిం గనకాంగి సువ్రతన్
నారెకుస్సారెకుం దలఁచి న్వాతిని ముత్తెపుచిప్పలట్టుగా
వేరుపనుల్ దలంపకను విప్రసతిం గొనియాడు నీక్రియన్ 22

సీ. అహిభూషణుం డితఁ డతిభయంకరుఁడని
నాథు బాసినశైలనారియొక్కొ
అన్యభామలఁ గోరు నతిజారుఁ డితఁడని
కంసారిబాసిన కమలయొక్కొ
గౌతము భార్యను గామించె నితఁడని
వరునిఁ బాసిన వజ్రిభార్యయొక్కొ
యెల్లవారిని జాల హింసించు నితఁడని
కంతుఁ బాసిన రతికాంతయొక్కొ

గీ. గాక యుండిన నవ్విప్రకాంత కిట్టి
యంద మెట్టులఁ గల్గె నీయవనియందుఁ
జూడఁగాలేదె యెందరో సుందరులను
వారలీచాన సరిబోలువారె యహహ. 23

కం. ఆసుకుమారి లతాంగిని
నాసతిఁగాఁ జేసికొన్న నాఁడె గతనుఁడౌ
నాసుమబాణుని నాకిక
దాసునిగా జేసికొన్న ధన్యుఁడఁగానే. 24

ఆ. వె. సఖులు నన్నుబాసి చాలదినములాయె
నింత జాగుసేయ నేమికతమొ
వార లొక్కవేళ వనితను దేలేక
సిగ్గుపడికొ నన్నుఁ జేరనకట. 25

చ. జడియఁగనేల మిత్రులిటు జాగును జేసితిరంచు వారు నా
యెడగల స్నేహభావమున నించుకయేనియు సంశయింపకే
వెడలిరి పంతముల్ సెలఁగ వేగమె దెత్తుము చాననంచు నీ
తడవుకుఁ గారణంబరయ ధన్యునిగా నను జేయనేకదా. 26

కం. అనియిట్టులఁ దనమనమున
మనుజేశుఁడు దలచుచుండ మానినికొఱకై
జనినట్టివార లచ్చట
వనితను జూడంగ గంతువశులై మదిలోన్. 27

కం. ఊహాసేయంగఁదొడగిరి
సాహసమునసైన మిగుల సమ్మతినైనన్
బాహుబలంబులనైనను
నాహా! నృపు మోసగించి యాతివనుబడయన్. 28

కం. తమయూహ నొకనికొక్కఁడు
సమయోచితముగను దెలుప సమకట్టి వెసన్
భ్రమజెంది యున్న నృపుకడ
దమప్రజ్ఞలు దెలుప జనిరి తగసీరీతిన్. 29

సీ. పడరానికష్టముల్ బడి యెట్టకేలకుఁ
గంటిమిమిత్రమా కాంతనేము
కన్న నేమిఫలంబు గల దామెకాంతుండు
విమనకుండు నెల్లవేళలందు
గానసీవాతని ఘనదూరమొందేని
బంపియామెపై పద్మపత్రనేత్రి
యాశయమెరుగంగ సతివనొకర్తుక
జనుమను మాచాన సమయమరసి

గీ. దానినొనఁగూడుకార్యంబు ధరణినాథ
అటులగాదేని స్వయముగా నామెకడకు
మనమెబోదముగాన నీమనమునందు
జింతనొందగవల దల చేదెగూర్చి 30

కం. అనిను విని భూమీశుఁడు
మనమున హర్షించి వారిమాటల కెల్లన్
దనచారులలో నొక్కని
ననిపెను భూసురుని బిలువ నతివేగమునన్. 31

చ. వెడలి చారుఁ డా పుడమివేల్పుని భూతదయాంతరంగునిన్
వినుతనిత్యసత్యరతు వేదపరాయణుఁ గాంచి తద్దయు
న్నడకువ తోఁపఁగా నృపతి యాజ్ఞను దెల్పిన నాలకించి యా
పుడమిసురుండు చింతిలెను భూవిభునాజ్ఞకు నాత్మ నీగతిన్. 32

ఆ. వె. నృపుఁడు సూడ మిగుల నీచుల కాప్తుండు
ధర్మకార్యమన్నఁ దలఁపు లేదు
అతఁడు నన్ను బిలువనంపఁ గారణమేమి?
యేమికీడు సేయ నెంచినాఁడొ. 32

మ. జగదీశుం డగు చక్రి యుండఁగ మదిన్ శంకింప నాకేటికిన్
నగరే బ్రాజ్ఞులు విన్నచో నిటులనే నాలోచనల్సేయఁగా
నగరాజంబును నెత్తఁడే తృణముగా నందాదులన్ గావఁడే
పగయే నాపయి లోకబాంధవుఁడకున్ భక్తుండగానే భువిన్. 34

ఉ. ఈగతిఁ జింతనల్పలిపి యెప్పడ ధైర్య సమన్వితాత్ముఁడై
జాగొనరింపకే మిగుల సత్వగుణాతిశయాంతరంగుఁడై
సాగఁగ నంపి యా నృపునిచారుని నత్తను బొమ్మటంచుఁ దా
నేగుట భార్యతోఁ దెలుప నెంతయు భీతిలి యామె యిట్లనెన్. 35

చ. ఎరుగుదు మీవు నాథ మన యేలిక దుర్గుణుఁ డంచు లెస్సగా
నెరుగుదు మెవ్వరాతనికి నేర్పడ మిత్రులో వారిలో క్కడన్
దురుసుతనంబునన్ మిగుల దూలఁగనాడిన లెక్కసేయకన్
సరస మృదోక్తులం బలికి సంచలితాత్ముల వారిఁ జేయుమా. 36

కం. అని యిట్టులాడు దనసతి
వినయోక్తుల వినఁగనలరి విప్రోత్తముఁడా
వనితారత్నముపైఁ దన
యనురాగము దెలుప నిట్టులనియెను బ్రేమన్. 37

ఉ. సంతసమందితిన్ గుసుమసారము గ్రోలు మధువ్రతంబు నా
నెంతటి భాగ్యవంతుఁడనొ యిట్టిసతీమణి చెట్టఁబట్టఁగా
నెంతటిహీనజాతి తరువేని సుగంధపుమ్రాకు గల్గునా
చెంతనెయుండఁ దావినది జేకొనిగాంచదె సుప్రసిద్ధియున్. 38

తే. గీ. వరుఁడు యిటులాడ లజ్జాభివదనయగుచు
సాహసముదక్క యొక్కింత చంద్రవదన
మధురమృదువచనములతోడ మగనిజేరి
నమ్రభావము దోపఁ దా ననియెనిట్లు. 39

తే. గీ. తగునె యిటువల్క మీఁబోటి ధర్మవిదులు
మంచిగంధపు తరు వేను మహినియైన
దావి నిచ్చిన యీశుఁడు నీవుగావె
ప్రజ్ఞయేరిదొ జూడుమో భవ్యచరిత. 40

తే. గీ. జాగుసేయకు మోనాథ జనుము వేగ
నృపుఁడు నీకేమిజేయునో నీచుఁడౌట
నీవు వచ్చెడునందాక నేను నీకు
గొల్చుచుందును శుభమీకు గూర్పఁగోరకు 41

కం. అని యాగతి భీతిల్లెడు
తనసతి భూసురుఁడుఁజూచి ధైర్యోపేతన్
జనుజేయ నీమొననుచును
దనమనమును నెఱుకఁజేసెఁ దగనీరీతిన్. 4.

మత్తకోకిల. ధర్మమే జయమంచు నెప్పుడు ధాత్రినెంచెదువాడు దు
ష్కర్మలెవ్వరిచేత నిమ్మహి గాసినొందఁడు గావునన్
నిర్మలంబగు మానసంబున నిత్యకీర్తినిదెచ్చు స
త్కర్మలెప్పుడు జేయఁగోరుదు గానవీశుఁడు గావఁడే.

తే. గీ. కాన వగవంగ బనిలేదు కాంత నీవు
భయ మొకించుకయును లేదు జయముగాంతు
బోయివచ్చెదననుచు నాపుణ్యశీల
యనుమతినిబొంది విప్రుఁడు జనియెనపుడు.

ఉ. వచ్చుచునున్న విప్రుని సుభాషితునుజ్జ్వల రూపయౌవనున్
హెచ్చుగ నభ్యసించుటను హీనతనొందని సత్కళాధనున్
ముచ్చటఁగొల్పు లేనగవుమోము గలాతని జూచిరాజు తా
నచ్చెరువొంది యీగతిని నందరు విన్నను బల్కెనయ్యెడన్.

సీ. తపము విఘ్నముగాఁగఁ దల్లడమొదవంగ
గానల న్వాసిన గాధిసుతుఁడొ
వేదంబవనిజాల వికలమైపోవంగ
గావ నేతెంచిన కమలభవుఁడొ
హారునకు వెఱచి దా నన్యరూపమునొంద
భువికి నేతెంచిన పుష్పధనుఁడొ
తనపత్ని యితరుల దాసిగాగనుజూడ
గాలేక యిటకేగు గాన్పుసుతుఁడొ

గీ. కాని సామాన్యనరుఁడుగా గానబడడు
యిట్టివానిని వంచించు టెట్టులయ్యొ
యూహ జేయఁగజాలకయున్నవాడ
జూపు డెడ్డేనిదారి నోసుహృదులార.

తే॥గీ. అనుచు బల్కెడు నృపుజూచి యతనిసఖులు
వీడనంగను నెంతని విన్నవింప
ధైర్యమొక్కింత బూని యాధరణినాథు
ఁడుచితసత్కారముల జేయ నూహజేసి. 47

క. వందనము బ్రాహ్మణోత్తమ
వందనమిదె గురువరేణ్య వరగుణశీలా
వందనము సుగుణవాలా
వందన మొనరింతు నీకు వాంఛలుదీరన్. 48

ఉ. మిక్కుటమైన భవద్యశము మించెను సర్వదిశాముఖంబుల
న్నెక్కడ విన్న నీచరిత మేవిని పింతురు నీదుశిష్యులే
దిక్కున గన్న మున్ను గనుతింతురు న్నిన్నె మహీసురుండనీ
వెక్కుడు బుణ్యశాలివి మహీస్థలినీకొకరుండు సాటియే 49

క. దానము నృపకార్యనుసం
ధానమునన వరత భగవ దంఘ్రిసరోజ
ధ్యానమును కవి జనఘనస
న్మానము నీయందెగలవు మాన్యుడ వనఘా. 50

క. ఈవిధమున ననినందన
భావంబున సంతసించి బ్రాహ్మణవరుడా
భూవిభున కభిముఖుండై
దీవించెను యిట్లుదనదు దివ్యమహిమచేన్. 51

క. శ్రీవరుడు లోకవంద్యుడు
సాకేతపురేశు డఖిల జగదీశుండున్
భీకర రాక్షస హరుడిల
నీకీవుత సిరులు యశము నిక్కపుబ్రేమన్. 52

ఆ॥వె. దీవసలిటు సల్పి తేజోధురీణుడై
కూరుచున్న ద్విజుని గూర్చిరాజు
విన్నవింప దొడగు వినయంబుదోపంగ
మిథ్యకథనమిట్లు మేలుగోరి. 53

సీ. భూసురోత్తమ విను పుణ్యతీర్థంబైన
కాశికాపురిలో నివాసుడైన
రాజశేఖరుడను రాజపుంగవునకు
మిత్రిరంజనుడను పుత్రుడుండె
సకలశాస్త్రములందు సారాంశమంతయు.
గ్రహియించి నాడట మహిజెలంగి
యాతని నెల్లెడ నల్లుగా బడయంగ
జనియించె గోర్కెనా మనమునందు

గీ. కాననిప్పుడు నరిమురి గాశికేగి
వానిగుణరూప సంపద వరుసజూచి
అర్హుడగునేని సందేశ మానతిచ్చి
పుణ్యమొందంగ ముదమున బూనుమయ్య. 54

ఉ. భూవిభుడీగతింబలుక భూసురవర్యుడు చింతనొంది నే
నేవిధి బోదుగాశి కిపుడేగతి దెల్పుదు భార్యతోడ సి
భూవిభునాజ్ఞ దాటగను బోలదు పీడతి కూరుడంచు నా
భావజగర్భ భంజనుని బ్రార్థనజేసెను విశ్వనాథునిన్. 55

తే॥గీ. భానువారము గాశికి బయలుదేర
కార్యసాఫల్య మౌనని వార్యముగను
గానననుబంపు యత్నంబు కాంక్షతోడ
జేయుమోరాజ బోవంగ సిద్ధపడితి. 56

తే॥గీ చాలనడవయ్యె బూజకు సమయమయ్యె
దేవతార్చన సేయక తిననువాడ
గాను గావున నాయెడ గరుణతోడ
సెలవొసంగుము బోయెద శీఘ్రముగను. 57

క. అని బల్కెడు బ్రాహ్మణు గని
వినయముదోపంగ నృపుడు వేడుకమీరన్
జనుమని వందనముల నిడ
ననఘుండా విప్రవర్యు డలమటజనియెన్. 58

చ. కనుగొని బ్రాహ్మణుండుమది గౌతుకమొప్పగ జీరనామెయున్
ఘనతరరాగ సంజనిత కాంక్షమెయిన్నె నెదురేగిప్రాణనా
థుని పదయుగ్మముం గడిగి తోరపుబల్కుల దృష్టిజేయనా
వనజదళాక్షితో సతము వారక దెల్పెను రాజునానతిన్. 59

గీ. ప్రాణనాయిక వినుమేను ప్రభువునాజ్ఞ
శిరముధరియించి కాశికి నరుగవలయు
నచట యువరాజు దనకన్య కర్హుడైన
వరుడగునొకాడు గూఢిగా నరయుకొరకు. 60

క. వినుమతని యాజ్ఞ మీరిన
ఘనమహాకోపాగ్ని జనిత కలుషాత్ముండై
మనలను జిక్కులబెట్టెడు
పనివిని యొనసతిన సీదుపంపున వేగన్. 61

చ. తనపతిభుక్తివల్కు వనితామణి యెంతయు గంపితాంగియై
ఘనమగుశోకవహ్ని బడిగ్రాగుచు నేమియు బల్కజాలకన్
దనువున నెల్లెడం జమట దద్దయుగ్రమ్మ గళావిహీనయై
గొనగొనవేడ్చి డస్సిమరి గొంతవడిన్నిలు వంగనోపకన్. 62

ఆ. అశని పాతనిహతమౌ కదళికభంగి
కార్ముకా హతమైన క్రౌంచిపగిది
జ్యానినాదము విని యడగు నేణంబన
మూర్ఛపోయెనట్టి ముదిత యపుడు. 63

గీ. మూర్ఛపోయిన సతిసేద దీర్చనతఁడు
తగిన యుపచారములజేయ ధైర్యమూని
కనుల విచ్చియు దననిజకాంతు జూచి
జాలిజనియింప నిట్లనె చంద్రవదన. 64

మ. తగునే నన్నిటుడించిపోవ నిచటన్ ధర్మంబె ప్రాణేశ్వరా
మగువల్ భర్తలబాసియుండ నిలలో మన్నించు వారెవ్వరీ
జగమందీశ్వరుఁ డొక్కడే సతులకుం జర్చింపగాంతుండు దా
నగుటన్ నీవెరుగంగ నేరనిదియే యందంబె యీచందముల్. 65

శా. ధర్మాధర్మ విచక్షణాపరుడవో ధాత్రీసురోత్తంసమా
కర్మంబెట్టులనుండెనో నిజమె యీగాశీప్రయాణంబు నా
మర్మంబున్ దెలియంగగోరి నుడుటో మార్తాండ తేజోనిధీ
నర్మాలాపము లాడగోరితో కదా! నాథామనోహారకా. 66

గీ. నిన్ను నెడబాసి నిమిషంబు నిలువనోప
భయము జనియించు మదిలోన ప్రాణనాథ
నన్నునొంటరి నుంచుట న్యాయమగునె
ప్రాణములు నిల్వవిక నీదుపదములాన. 67

క. కాశికి బోవలెనని వి
శ్వేశుని దర్శింపవలెను విధిగా ననుచున్
యాశ జనించెను మది ప్రా
ణేశా గొనిపొమ్ము వత్తునిక్కము నీతో. 68

గీ. ఇట్లు చింతించి తను గాళికేగనీక
మనము నెదియంగజేసెను మానవతికి
ధైర్యజనకంబులగు నెన్నొ తగవు లిట్లు
నుడువదొడగెను వడివడి దడయకతడు. 69

ఉ. భర్తప్రియాణమా టరసి భార్య తనంతనెవచ్చి యాతనిన్
కీర్తిసుఖాంబులం జయము కేవలమున్మదిగోరి యంపి దా
నార్తిని జెందకుండుటయె యార్యులు మెత్తురు దాననామె స
ద్వర్తినియంచు బేరుగను వాదమునియ్యెడ జేయబోకుమీ. 70

సీ. పయనమయ్యెడువేళ భార్యతావచ్చెద
ననుచు నడ్డముబెట్టు టద్దియొకటి
తరలిపోయెడువేళ చిఱుతక యొకతేమ్చు,
చును వెంటనంటి వచ్చుటయు నొకటి
వెడలెడునవ్వేళ వృద్ధబాంధవు లెవ్వ
రైన వెడలకుమంచు ననుటయొకటి
పోవునానమయాన బోరుగువా రెవ్వరు
నైన నెచ్చటికన్న నద్దియొకటి

గీ. యిట్టివప సూచకంబు లెయ్యెడలనగుట
నెరుగవే నీవు ప్రేమచే నిట్టులనగ
తగవె? శీఘ్రింబె వచ్చెద. మగువనాకు
శలవొసంగుము బోయెద జయముగాంచ. 71

మ. అనుచుం బల్కెడు నాథుజూచి యపుడయ్యబ్జాక్షి చిత్తంబునన్
ఘనలజ్జాన్విత యయ్యెగాని విభుపై గాంక్షన్నివారింపగా
జనలేకుండియు నెట్టకేలకుమదిన్ శాంతింపగాజేసి యా
ఘనతేజోనిధితోడ నిట్టులనియెన్ గాఢానురాగంబునన్ 72

మ. అపచారంబును జేసితింభ్రియసఖాయానందసంధాయకా
కృపతో మన్నన జేయగావలెజుమీ కేలోడ్చి ప్రార్థింతునిన్
నెపమెంచంగను బోకుమీ యిటుపయిన్నిల్వంగ నోపంజుమీ
కపటంబింతయు లేదు మీప్రియకరా కారుణ్యరత్నాకరా 73

ధృవకోకిల. వినుతవాసవవైభవా పరవేధనాసుగుణోదయా
జనుమువేగమె గాశికిప్పుడు జాగరూకతతో మతన్
అనిలశంకర చంద్రసూర్యులు నంబుజాసనమాధవుల్
నినుసుఖాత్మునిజేయుగావుత నిత్యమున్ బ్రియమిత్రులై 74

చ. నిముసము లేకలుండలప నిక్కముయేళ్ళుయుగంబులౌజుమీ
శ్రమనుహరించు నీదుముఖ చంద్రుని జూడనినాడునాకహో
కమలభవుండు న్నానుదుట గట్టిడియై లిఖియించెనీగతిన్
న్నమరులుమెత్తురాయనుచు నైనదలంపకుగా మనోహరా 75

తే॥గీ. గాననాయెడ బ్రాణేశకరుణతోడ
శీఘ్రమేరమ్ము జాగట జేసెదేని
నిలుపనోపను ప్రాణమున్నిజమునుమ్ము
జయము జయకామసీకింక జయముజయము 76

కం. అనినుడివెడి తనసతిగని
యనఘుండాభూసురుండు హర్షాత్ముండై
జనియెను గాశికి బోవను
వినుతించుచు మనమునందు విశ్వేశ్వరునిన్ 77

ఉ. పోయెమనాధుని న్మిగుల బుణ్యచరిత్రుని గాంచియాతనిన్
బాయుటకెంతయున్ వగచి ప్రార్థన జేసెను విశ్వనాథునిన్
తోయజగర్భసన్నుతుని ధూర్జటి దివ్యనృపాధిపాయనునా
కాయజ గర్వగోత్రపవికాంచనశైల శరాసనున్ హరున్ 78

ఉ. భావజభంజనా పరమపావనయో జగదీశ శంకరా
దేవపరాత్పరా వరద దీనదయాపర చంద్రశేఖరా
బ్రోవుచునున్నవాడిపుడు బుణ్యజనాన్వితవారణాశికిన్
గావగదయ్య నావిభుని గౌరిమనోహర మంగళాకరా 89

ఉ. నీరజనాభ మౌని జననిర్మలమానస పద్మబంభరా
ధీరయశోదపుత్ర హరిదివ్యపరాక్రమ నందితార్జునా
సారసనేత్ర గోపకులచంద్రమ నావిభుగావవేడ్క పన్
గోరిభజింతు నిన్నెపుడు గోకులవర్ధన కంసమర్దనా 80

చ. ఎటుజనుదాన నాకికెవ్వరు దిక్కిక ప్రాణనాథ నీ
విటకెపుడొత్తువో మరల నెన్నడుగాంతునో నీముఖాబ్జమున్
బటుతరమైనదుఃఖముల పాలిటనన్నిక జేసిపోయితే
కటకట యిట్టికష్టములు గాంచగదా కలనైన దైవమా. 81

సీ. నీవాక్యములతోడ నిండనిగేహంబు
శారికలేని పంజరముగాదె
మహినీసుముఖచంద్ర రహితమౌ గేహంబు
తిమిరావృతారణ్య సమముగాదె
నీవేదవాక్కులు నేర్పులేనిగృహంబు
కమలజుగనని నాకంబుగాదె
నీపదాంకితముల నెలమిగాంచని గృహం
బిలనబ్జ శూన్యమౌ కొలనుగాదె

తే॥గీ. నిన్నుబాసిన సువ్రత నిక్కముగను
కాంతుబాసిన భూమిజ గాదెతలప
నాథనుచడిత్ర సరసిజ నాభుడెపుడు
దెచ్చునిన్నిట కాపుణ్య దినమదెపుడో. 82

ఉ. ఈగతిపెక్కుభంగుల నిజేశ్వరునిందల పోసియన్యమా
భోగములెన్నియో గలుగ బుణ్యచరిత్ర యవన్నియుఁబరి
త్యాగమొనర్చి యీశ్వరుని ధ్యానముజేయుచు నిమ్మహీస్థలిన్
యోగినియై చెలంగు దనయోగ్యత నార్యులు సన్నుతింపగన్. 83

ఉ. భూసురుడేగుటన్వి నగభూవిభుడెంతయు నాత్మనాతనిన్
మోసముజేసి యంపుటకు మోదమునొందుచు మోహనాంగియా
దాసినొకర్తుకంబి లచిధాత్రిసురోత్తము భార్యజూచి తా
నాసనుజెందు టన్నుడివి యామెనొడంబడ జేయునావుడున్. 84

సీ. భూనాధవినుమేను బోవుటకింతయు
వెనుకదీయను నాదు మనవివినుము
దైవసమానుండు ధరనామెకాంతుండు
యలఘుచరిత్రుండు ననఘుడతడు
భూసుతాదులసరి బోలుపతివ్రత
సుచరిత్ర మహినామె సువ్రితాఖ్య
పరులుసోదరులని భావంబునందున
నిరతంబు నెన్నెడు నిత్యపుణ్య

గీ. గాననామెను గోరంగ గష్టమొదవు
ననుచుభయమందుచుంటి నామనమునందు
నుచితమూహింప దగుదీవు యురుగుణాఢ్య
మరలవచ్చెదననుచు నామగువబలుక. 85

ఆ॥వె. ఇట్టులామెయనుట కెంతయు గోపించి
నిష్ఠురోక్తులెన్నొ నెలతనిట్లు
బలుకదొడగె నపుడు భయజనకంబుగా
విన్నమిత్రులెంతొ వెఱగునొంద. 86

శా. స్త్రీలం జంపుట పాపమంచు మదిలో జింతించి యిప్పట్టునన్
జాలిం జెందితిగాని నిన్ను దృటిలో జంపంగ లేకుంటినే
చాలుం జాలును నీతివాక్యము లికన్ సంకోచముం జెందకన్
వాలుంగంటని దెత్తువేని భువి నీ ప్రాణంబు దక్కుం జుమీ. 88

క. వినుమిపుడె వేగబోమీ
వని తారత్నంబు నింక వారక దెమ్మీ
యనినుడివి బరిపనామెయు
జనియెను భూసురునిభార్య సాధ్విం జూడన్. 89

ఉ. భూసురునింటి కన్నెలత వోయి కనుంగొనె బ్రీతితోడ బ్రా
జేశు కథారసామృతము నిచ్చలుగ్రోలుచు బొద్దుపుచ్చుచున్
భాసిలుచుండు విప్రకుల భామిని నామద హంసగామినిన్
వాసిగ భూసురుం బరుణి బ్రాప్తసుభాషిని సువ్రితామణిన్. 90

చ. కనుగొనుటాయె నేవిధిని కాంతనుడాయుదు నేమి సెప్పదున్
అనుపమ నిత్యకీర్తి కిలనాకరమౌ సుగుణాంబురాశి యీ
వనితసుదర్శనంబిల నివారణజేయదె మత్కృతాఘముల్
అనుచును దాసియేగుటయు నామెనుజూచియు సువ్రితాఖ్యయున్

తే॥గీ. అతివ నీవెవ్వరిచ్చటి కరుగుదేర
గారణంబేమి నేవిన గోరుదాన
రమ్మ దయచేయు మిచట నోయమ్మనీవు
ననుచు బిలువంగ దాసి దా ననియెనిట్లు. 9

తే॥గీ. స్తువ్రితవు నీవు పుడమి పతివ్రితవును
నగుట నీతోడ జెలిమికి నాసజెంది
వచ్చియుంటిని నాపేరు భ్రమర యందు
సుదినమయ్యెను నేడను సుదతియనగ. 9

క. పరపురుషు లన్నదమ్ములు
పరకామిను లెల్లనాకు భార్త్రికలు గనిరా
వరమతి కావుననాతో
నరయఁగస్నేహంబు చేయ నగునగవలెనే. 94

చ. ఇలఁగల భూతసంచయము నేర్పడజన్మము నొందఁజేయుచున్
బలమును తేజమున్మినగి భాసిలజేయుచు నుంచునాతఁడా
నలజగదీశు డొక్కఁడగు టారసిజూడగ జాతిభేదముల్
గలుషము లేని బాంధవులుగారె ? మహాస్థలి నెల్లప్రాణులున్. 95

ఉ. ఈగతిబల్కఁ దాసి మది నెంతయు సిగ్గును భీతినొందఁగా
సాగుచు నేమియుంబలుక జాలకనుండియు నెట్టకేలకున్
బాగగుమాటలంబలికె భ్రాంతిజనింపఁగ జేసినెక్కఁడా
నేగిన కార్యముందెలుప నెంచి మృదోక్తుల బల్కసాగతిన్. 96

మత్తకోకిల. తల్లి నీవచనామృతంబును ధన్యనై తగ గ్రోలితిన్
ఎల్లప్రాణుల బాంధవంబిల నేర్పడన్ వినఁగల్గితిన్
కొల్లలాయెను సంతసంబిక గోర్కెదీరఁగ నేను నీ
కెల్లవేళల భృత్యురాలుగ నిమ్మహిం జరియించెదన్. 97

తే॥గీ. మలినవస్త్రంబు ధరియించి మగువనీవు
కురులుదువ్వంగ నొల్లవు కోర్కెమీర
తిలకమైనను తీరుగ దిద్దవేమి
భూషణము లేలదాల్చవు పుణ్యచరిత. 98

తే॥గీ. అంతియేగాక నీదేహమంతమిగుల
వాడియున్నది జూడంగ వనిత నేను
మొలకలెత్తెడు చిరునవ్వు మోమువాసి
యుండఁగతమేమొ నాతోడ యువిదచెపుమా. 99

క. పతియగ్గిరి మందలించునో
హితులెవ్వరు నైననీకు నెగ్గొసరించునో
ధృతిచేసెయుండెగ గానిది
మతినా యేమగునో యంచు నరయుచునుంటే. 100

ఉ. నాప్రియు పిపరిభామినియు నాదరి మొప్పగ దాసిజూచి తా
సవిధబల్కె నాతి మన యేలిక పన్నిన గాసికే గదా
నాశిభుజాతి షేగులికి నాంద్నిజెందుచు నున్నదాననే
సవిధ...ంచు బల్కె మదనేశ్వరునిం దలపోసి వెండియున్. 101

మ. పతి దానస్వపురంబు కేగ వినుమీ భర్తృవరిష్ఠంబు జూడదా
సతిసింగావ బరాత్పరుం దనమదిన్నత్యంతమౌ భక్తితో [చున్
సతతంబుం గొనియాడుచున్ హితమతిన్ సమ్మోదముం జెందు
ఇతరంబేమి దలంపనంచునుజుమీ యింతేనియు న్నెచ్చెలీ. 102

సీ. పతియింటలేనిచో భాగ్యతానెప్పుడు
సరసాన్నములు దినజనదనుము
మంచముపై నిద్రించగారాదు
కురులు దువ్వగరాదుకోమరుమిగల
చీరుగాగ స్ఫూర్తి తిలకమునుంచగరాదు
కుసుమముల్ ధరియింప గూడదెపుడు
సొగసు బంగరు సొమ్ములుంచగరాదు
గంధాదివస్తుల గాంచరాదు

గీ. హాస్యముసేయగ సలదు వేడ్కవిహార
బరులగృహములు నెప్పుడుదిరుగరాదు
ప్రియప్రియసఖులతోవసైన గ్గ సేయరాదు
సవ్వగారాదు యిట్టి విను న్యాయపథము. 103

క. అని నుడివిన భూసురసతి
గనివచ్చినదాసి భ్రమరికయు దానగుచున్
ఘనస్నేహ మభినయించుచు
ననియెను తనయల్పబుద్ధి యగుపడనప్పుడున్. 104

ఉ. భూసురలెన్నగా పుడమి బుట్టిననాటను గోలెయాశ్రమా
వాసులుగాగనుండి మఱివాంఛలరోయుచు దేహమంతయున్
గాసినిజెందజేయుటయె గాకమహీస్థలి స్త్రీలనివ్విధిన్
మోసముజేయుచుండుటది ముద్దియ నీవెరుగంగ నేరవో. 105

తే॥గీ. అట్టివానిని బతిగ జేపట్టుకంటె
బ్రహ్మచారిణివై యుంట పరగలెస్స
యౌవనంబంత నీగతి నడవిపాలు
జేసి మనకెటులనగ రాజీవగంధి. 106

ఉ. ప్రేమదలంప దైవికము ప్రేమది యారయ గాంక్షసూన్యమౌన్
భామరొగాన నా మనమువాయిక నుండెను నామనోహరున్
గామవికారమగ్నలగు కాంతలచెంతను నీదువాక్యముల్
గోమలిచెప్పగానగును కూరిమి విదురు వారలెల్లరున్. 107

చ. ఘనతిమిరావృతంబునగు కానజరించెను నట్టివానికిన్
వనజహితోదయంబున నపారసుఖం బొనగూడుచాస్పృహన్
ఘనవిపదంధకారమున గ్రాగుచునుండెను కాంత కెప్పుడున్
తననిజకాంతు దర్శనము తద్దయుగూర్చు ముదంబుసౌఖ్యమున్.

చ. అనవిని సుచరిత్రాఖ్యగని యాదరమొప్పగ దాసియిట్లనెన్
ఇనుడుదయింప లెస్సయగునింతిరొ! యట్లుదయింపకున్న నా
ఘనతిమిరంబు బాపికొన గాంక్షజనింపగ నెవ్వగేనియాం
వనమునుబాసి యన్యపురవాసము జేయదలంపబోరొకో 109

క. అనుదాసిజూచి సుప్రీత
యినుడేయుదయింపకున్న నెల్లజగములున్
ఘనతిమిర నిలయములెకద
వనితా సుఖమెట్లుగల్గు వనముంబాయన్ 110

తే॥గీ. అంతియేగాక వినుమి యోకాంతమనము
అరసి జూడంగ నినుడొక్క డగుటజేసి
వనముబాసిన వందె నివాసమున్న
వానిగోరియె కదయన్న వనరుహాక్షి. 111

శా. రేయింభానుడు నుండునో ప్రియసఖి రేయింబ్రకాశింపగా
జేయంజాలవొ చంద్రతార లెలమిన్ చెల్వొందు దీపాదులున్
హాయింజెందమొ వాటిగంచు బుడమిన్ హాస్యంబొ సృష్టింగడున్
హేయంబంచు దలంపజూచెదు గదా యింతేని యూహింపకన్.

తే॥గీ. అనుచు భ్రమరిక వల్కంగ నపుడనగుచు
సుప్రీతయు నామెనింకను శోధజేయ
నెంచియుక్తియు మిక్కలి నేర్పుగదుర
నుడువదొడగెను నీగతి వడిగనపుడు. 113

చ. ఇనునికళాంశమేశశియు నింపుగ తారలు సంగ్రహించితా
మినుడపరాబ్ధికంజనగ నెంతయు వెల్గెడు మాడ్కిజూడగా
నినుడుదయామయుండగుట నెచ్చట కేగిన నుర్వినంతదా
ఘనముగ వెల్గజేయుని వికల్పనజేసె నటంచు నెంచెదన్. 114

తే॥గీ. జ్ఞానసే రేయి బ్రజలెల్ల గాంతవినుము
నిత్యకృత్యములందక్క నితరమైన
పనులగావింప నేరక పండియుండి
భానుడుదయింప లేచుట పడనిగనవొ. 115

ఉ. దీపమటంచు బల్కితివి దీపముబోల్తురె భానుతోడనా
దీపపుకాంతి తైలగుణ దీపితమేకద నద్దివెల్గగా
నోపున తైలమింక గనునూహ నొనర్పుము మానసంబునన్
లోపమదింత గల్గునొకొ లోకసుబాంధవు కాంతికెప్పుడున్. 116

తే॥గీ. అనుచుబల్కంగ దాసిదానని యెనిట్లు
చదువునేర్చిన నీతోడ సమముగాగ
నుక్తులంబల్క జాలక నున్నదాస
వినుము నారాక గారణ మనుచునగుచు. 117

ఉత్సాహ. అతివ రాజునిన్నుజూచి యాసజెందియున్నవా
డతనినీవు జెట్టబట్ట నర్హమంచు నెంచెదన్
హితముదెల్పు చుంటివినుము హేయమంచు నెంచకన్
క్షితిని మమ్ముసంతసింప జేయుమమ్మ రాణివై. 118

ఉ. ఈవిధిబల్క సువ్రితయు నెంతయు గోపము భీతినొందుచున్
భావమునందు నీశ్వరుని భక్తిమెయిందలపోసి యాపయిన్
భూవిభునెంచి రావణుని భూమిజదిట్టిన మాడ్కిదోపగా
జీవమునందు నాసవిడి చింతను జెందక పల్కెనీగతిన్. 119

చ. నృపుడవినీతుడో చెలియ నీచుడు దుర్మతి వానినెన్నగా
కపటియుక్రూరుడున్మృగుల గర్వమదాంధుడు నెట్టివారికి
న్నపకృతిజేయగా వెరవడట్టి నరాధము జెట్టబట్టునా
చపలమతిన్కిరాతుకడ జక్కని వేరముతోడ బోల్పనో. 120

తే॥గీ. అట్టినీచుని దాసి వీవగుటనాకు
గరపబూనితి వీగతి కానిపనులు
చాలుచాలును హితములు జాలునింక
పొమ్మునాతోడి మాటలు పొసగవింక. 121

క. అనియిట్టులాను సువ్రత
గనుగొని భ్రీమరికయు సిగ్గు గదురగనప్పుడు
జనియెను రాజుంజూడగ
ఘనమహా హరి పాదనుడాయు కరిగతిదోషక. 122

గద్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధికజని తాంద్రి కవిత్వ ధారా కౌశలుండును, పరమభాగవత శ్రేష్టుండును, చిత్రలేఖ కళానిపుణుండును, గాన విద్యాభి లాషుణుండును, నగు పెదపాటి వేంకట చలపతి జ్యేష్ఠపుత్రి వెంకటరమణ ప్రణీతంబైన సువ్రత యందు ప్రథమాశ్వాసము సమాప్తము.

శుభమస్తు అవిఘ్నమస్తు.

సువ్రత

ద్వితీయాశ్వాసము.

తే॥గీ. దాసియేగెను మనకేమి మోసమగునో
యనుచు సువ్రతయంతయు నడలుచుండి
కొంతదనువును ధైర్యంబు కుదురుపరచి
చింతనలుజేసె నీగతి జిత్తమునను. 123

చ. ద్రుపదనృపాలపుత్రి తను దీనతవేడగ గావలేదొతా
నపరిమితానురాగమున నార్తినడంచగ లేదొసీతకుఁ
జపలమృగాక్షి చంద్రమతి జాలవిధంబుల గావలేదొకో
కృపకు వెలింతియే దలప గేశవుకిమ్మహి గొంతనేటికిఁ. 124

క. అని యీగతి పలువిధముల
దనమనమును దిట్టబరచి దైన్యము నెసిమ్రక్
వనితారత్నము దలచుచు
దినమంతయు గడపనెట్లో దీనవదనయై. 125

తే॥గీ. గడపియారేయి దననిజకాంతుమదిని
బహువిధంబుల దలపోసి తహతహపడి
యెట్టకేలకు నిదురింప నెంచితనదు
యుత్తరీయమె శయ్యగా బొత్తుపరచి 126

ఉ. ఎంతటిపాపకర్మముల నీన్నపుడిప్పుడు జేయనెంచెదో
నెంతటిక్రూరమానిసియొ యిట్టిసరాధము వేలుపట్టగాం
బింతటి పాపభూమియని నెన్నగ నెవ్వరికేనిశక్యమే
సుంతియు నెక్కుడీయకిక నూటిగకాశికి బోవలెన్నయో. 127

చం. ప్రియనిను బాయుటాదిగను బెక్కులుదుఃఖము లోంపియుంటినా
భయమిట దీర్చువారెవరు బాధలమాన్పెడువారలెవ్వరే
క్రియనిటనుండ నోపుదును కించలవీడియు నిశ్చయంబుగన్
నయముగనిల్పి నిన్నటగనన్ జుముడించెదవారినాకనన్. 128

క. ఈరీతి పెక్కుభంగుల
నారీమణిదలచుచుండ నడిరేయినటన్
ద్వారము తెరువుమటంచును
క్రూరుండొక్కండు పెద్దకూతలు పెట్టెన్. 129

చం. అదివిని సుచరిత్రామణియు సంత్యను గోడునుగా భయంబునన్
హృదయము ఝల్లనన్ దనదుహీనదశన్ బలునారునూరగ నీ
వదయుడవైతివే యీటుల నార్తజనావనయంచు గొంకు మం
దుదకొకరీతి ధైర్యమది దోచగవారలకోపుదునన్. 130

ఆ॥వె॥ అన్నలార నిట్టి యున్నదానను నేను
నాథుఁడింటలేమినాదుమనవి
నాలకించి మీర లతనిరాక నెఱింగి
వచ్చునంతదనుక ధర్మవర్తనంబు. 131

తే॥గీ॥ అంతియేగాని నొంటరులైనపడతు
లన్యపూరుషుఁజూడంగ నద్దరేయి
లోపమందురు పెద్దలు లోకమునను
గానమిమ్ముల నిప్పుడు గాంచరాదు. 132

చం॥ అదియునుగాక మీరెఱుఁగనట్టి సధర్మములెందునుండునో
సదయమనస్కులార ననుసంతస మొందఁగ జేసిమీరలీ
సదనముఁ గాయుచుండుఁడిక సత్వగుణాఢ్యులమిమ్ము వేడెదన్
మదినితరంబులౌ దలఁపుమానుఁడి మీకిల భ్రాతృకంజుఁడీ. 133

కం॥ అనిపల్కుసువ్రతాఖ్యను
వినయముఁ బ్రేమయును గదుర విప్రులమిదియై
మనుజేసుఁడిట్టులనియెను
దనమనమును నెఱుకజేయ దద్దయువేడ్కన్. 134

తే॥గీ॥ నీదుపతిఁజూడఁగా రాను నెలత నేను
అందకర్త నృపునివిలనొంటజేసి
వచ్చితిని నిన్నుఁగన నాదువాంఛదీర
వాకలిందీయు మిక చంద్రవదన వేగ. 135

తే॥గీ॥ చంద్రవదనను నే నని సరగమీరు
పలుకుచుంటిరి భానుని ప్రభలుదక్క
చంద్రికాస్వాస్థ్యముయ్యెను చంద్రునందు
గానగారెరు మీరు చీకటియెగాని. 136

చ. అనియిటుబల్కు సువ్రతకు నాదరమొప్ప నృపాలుడిట్లనెన్
వనితరొ శ్లేషగా బలుక వాంఛలు దీరునె యింకనా దెసన్
ఘనమనురాగ సూచకము గానొకమాటనుబల్కి ద్వారముం
జనుదెరువంగ పువ్విలుతుసాయకముల్ మదినన్ను వేచెనన్. 137

ఉ. ఇంతిరొనిన్ను నామదిని యెంచినరించిన వాడ నాపయిన్
బంతమునేయగాదగదు భావజుడెంతయు క్రూరుడై ననన్
వంతల బెట్టుచుండెనిక వాంఛలు దీర్చగ నెంచవేని
సుంతయునిల్వజాలనుమి జూడుమినాదెస దాసుడన్ జుమీ. 138

ఉ. చక్కనిదానవీవగుట సారసనేత్రిరొ గాంచగల్గితిన్
జిక్కెమనంబు నీపయిని జేకొరజేయ వదేనిసౌఖ్యమున్
మిక్కుటమైన దుఃఖభరమింక భరింపగ లేక నాదియా
చక్కసిదేహమంతకుని సన్నిధికేగెదు నిక్కువంబికన్. 139

తే॥గీ॥ మధురనేలెడురాజను మగువనేను
రాణినై యుండి సుఖముల రబసముసను
వడయుసప్పుడె జామినీదువ్రితముపండి
సుచరితనటన్న నామంబుసుదతిచెల్లు. 140

క. అనియాగతిబ్రిల్లదముల
మనుజేశుడువల్కుచుండ మానవతియుదా
ననియెనుదానింజూచియు
ఘనమన్వాయంబులెన్నొ గడలుకొనంగన్. 141

చ. నృపుడవునీవు నీప్రజల నిచ్చలుగాచుచు నుండివారనే
కపటపుమానవుండై న గాసిలజేయగ నెంచవానినీ
నిపుణతమందలించగను నెంచుట నొప్పగు నీకెయీగతిన్
చపలమతిన్ విరాళిగన సజ్జనసమ్మతియే మహీధవా. 142

ఉ. జానకిగాంచిరావణుడు చక్కదనంబె ప్రధానమంచునా
మానినిపైన నిర్మలపు మానసముం దెలియంగలేకదా
బూనుటనామెగూడగను పొందొనగూడమి యొండెగాకదా
దీనతజావడే రఘుని తీవ్రశరాళికి జిక్కిసోదరా. 143

చ. ద్రుపదనృపాలపుత్రి తనదృష్టిబడంగను గీచకుండుదా
నపరిమితానురాగమున నామెను గూడదలంచి యెంతయున్
చపలమనస్కుడై యనిలసంభవుచేబడి జావలేదొకో
నృపతి యివేటిచేతలిక నీతిపరుండవుగమ్ము భూస్థలిన్. 144

ఉ. భీతిదొరంగి, దేవగురు పీనపయోధర తోరమించుటన్
పాతకమైనచంద్రుగతి భావమునందలపోసిజూడుమీ
గౌతముభార్యగోరశచి కాంతునిపాట్లుదలంచిచూడుమీ
భీతిజనింపదేమదిని బెద్దలెవారలకన్న భూవరా. 145

చ. పరసతినెల్లనీమదిని భ్రాతృకలంచు సదాదలంచినన్
నిరతము భాగ్యసంపదలు నిన్నెడబాయకనుండు నీయెడన్
పరచిచరించినీవిటుల మత్తుడవయి దెలియంగలేనివో
సిరియునుసంపదాయువులు శీఘ్రమె నిన్నెడబాయు భూవరా.

క. నీవీగతి బరసతులను
భావంబునగోరి పెక్కుబాధలబెట్టన్
జీవింప నేర్తుమే యిల
కోవిదులెల్లరునునిన్ను "కుమతీ"! యనరే. 1

ఆ. రాజుదలప బ్రజకు రక్షకుండనుదండ్రి
రాజుదైవ మిలను రాజు గురువు
వాడెయిట్టి తుచ్ఛవాంచల మునుగంగ
రాజె రక్కసులకు రాజుగాని. 14

తే. గీ. నీదు కులకాంత వినవామె నెమ్మనమున
నెంతగుందెడు నీకీర్తి యంతతప్పి
తొలగిపోవును యదిగాంచి మెలగలేక
గాన నీవిట్టికోర్కె ల మానుమింక. 149

సీ. రాజతంత్రిములు బల్ రక్తితో నడపుచు
నరికరిగుంపుకు హరియనంగ
ప్రిజలనురక్షించు భారమంత వహించి
రమణీయమూర్తి శ్రీరాముడనగ
సత్యంబువీడని సద్వ్రతంబు వహించి
సకలావనికి హరిశ్చంద్రుడనగ
పరదారలను మాతృభావంబునంజూచి
లాలితగుణుడు ప్రిహ్లాదుడనగ

గీ. పుడమి విలసిల్లు నాపుణ్య పూరుషుండె
నృపతియన నొప్పెడునుగాని నీచవృత్తి
దిరిగి ప్రిజలనుభాధించు దేవఘాతి
పతియె ప్రిజలకు మహి నరపశువుగాని. 150

మ. అని యీరీతిని పెక్కునీతులను నాయంభోజపత్రాక్షి తా
ననిన రాజవి లెక్కసేయకయె కువ్యాన్మానసోపేతుడై
వనితా నీతులు చాలుజాలునిక నీవాదంబులన్ మానుమీ
చనుమీ ద్వారముదీయనింక నిటకుం జాలంబు చేటౌజుమీ. 151

తే॥ గీ॥ వాకిలిందీయకుండిన వనితనేడు
బలిమినైనను లోనికివచ్చువాడ
నంతియేగాని నినువీడ నద్దినిజము
యనుచుబల్కంగ వినియప్పుడబ్జవదన. 152

క. ఒడలెల్ల జెమటగ్రమ్మఁగ
గడగడ దేహంబుమిగుల గంపమునొందన్
తడబడెను వాక్కులమరగ
దడయకనుఃనువంగ దొడగె దగనీరీతిన్. 153

ఉ. నేనిల భక్తిమె పతిని నిచ్చలుగొల్చి జఃంతునేని నే
మానధనాఢ్యనేని పతిమాన్యతపోధను డయ్యేనేని యా
జానకిగోరి రావణుడు సచ్చినభంగిని నాదుప్రాణమా
మానము చూరగాగొనెడు మానవుడిమ్మహి జావకుండునే. 154

తే. గీ. విపినములలోనగంటకావృతములైన
ఘనములా జెట్ల గార్చిచ్చు గాల్చుభంగి
నాదు శోకాగ్ని ప్రజలకు బాధలడప
గాల్చకుండునె యీక్రూర కఠినచిత్తు. 155

క. హా! దైవమ నన్నిగతి
బాధల బెట్టంగనీకు బాడియెదలపన్
సాధుజన రక్షకుండవు
గాదే ననుబ్రోవ చేతగాదే నీకున్. 156

తే. గీ. నాధ నిన్నెడబాసిన నాటగోలె
పెక్కుబాధల నృపుడు నన్ బెట్టుచుండె
నిన్ను కడసారి మదిలోన నిలిపియిపుడు
మానరక్షణ మొనరింతు మహినిబాసి. 157

క. ఈవిధి బెగడొందుచుదన
భావంబున గాంతుదలచి భాయుమలవడగా

నావనిత దివిసిజూడగ
బోవంగా నేగెననగ మూర్ఛనుబొందెన్. 15

గద్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధికజని తాంధ్రి కవిత్వ ధారా శా
లుంమను, పరమభాగవత శ్రేష్ఠుంమను, చిత్రలేఖ కళానిపుణుం
మను, గాన విద్యాభి లాషుణుంమను, నగు పెదపాటి
వేంకట చలపతి జ్యేష్ఠపుత్రి వెంకటరమణ ప్రణీ
తంబైన సువ్రిత యందు ద్వితీయా
శ్వాసము సమాప్తము.

శుభమస్తు అవిఘ్నమస్తు.

సువ్రత.

తృతీయాశ్వాసము.

ఆ. అట్టులుండ నెచట నలుకుమగనరాక
నృపుమ లోనికేగనెంచి తలుపు
బలిమిదెరచిమూర్ఛ బడిన భూసురురాణి
గాంచి సంభ్రమంబు గదురనపుడు.

ఉ. తానొకటెంచ దైవమిల దానొకటెంచెను నన్నవాక్యముల్
యీనడిరేయి నీమొకడ నెల్లరకుం దృశమయ్యెనక్కటా
మానధనంబు గాచికొన మానిని ప్రాణము వీడెనయ్యదో
బూనుట దెట్లు యంధుడిల పూజ్యనుగ్రంధ విమర్శనంబలన్.

ఉ. ఏటికినీమొగోరితిని నేటికి భూసురు గాశి కంపితిన్
యేటికినిందువచ్చితిని నేటికి వీరల మాటవింటినే

చేటికిజంపితీదరుణి నేటికి దోసితి నీమొనూటలన్
యేటికిరాతకుండ యికనేటివిపత్తుల గంటిదైవమా. 161

ఉ. ఈవిధిబెక్కురీతుల నహీన విషాదము నొందుచుండగా
భూవిభుజూచి రోషమున భూసురుడొక్కరు డిట్లుబల్కెనా
భావజుకీవుదాసుడవు బ్రాహ్మణులన్ మముదూరనేటికిన్
నీవెవివేకివై తిరుగ నేర్తువె నిన్ జెరుపంగమిత్రమా. 162

గీ. అనుచుబల్కంగ రాజుతా నతనిజూచి
యిచ్చకములను బల్కుచు నెగ్గుసేయ
నీకుజాలిన దుర్మతి నెందుగనము
మాయుమిక నోరు ప్రేలకు మూర్ఖచిత్త. 163

మ. నరనాథుండిట బల్కబ్రాహ్మణుడు దానత్యుగ్రుడై యిట్లనెన్
ధరణీనాయకునంచు నీవిటు మదిన్ ధైర్యంబుగాబల్కెదా
ధరణింగల్పెద నాదుపాదమున నిన్ తథ్యంబునం జూడరా
శిరముంజెక్కలుజేతురా పిడికిలిం సిగ్గొనురా దుర్మతీ. 164

ఉ. బీరముతీగతెంబలుకు విప్రగనుంగొని రాజుబల్కె నో
రోరి వెడంగుబ్రాహ్మణుడ యుక్తమయుక్త మటంచునెంచకన్
కారుల వెన్నొ ప్రేలితివి కాలునిచెంతకు బంపుచుంటనిన్
శూరుడవై ననాయెదుట సూటిగనిల్వు ధరామరాధమా. 165

తే॥గీ. అనుచు బల్కుచు రాజు తా నపుడువిప్రు
ముష్టిఘాతము బ్రాజ్జేయ బూన్కినతడు
కనలిపై బడి రాజును గాసికొమ్మ
టంచు నేయంగ మూర్ఛిల్లె నవనివిభుడు. 166

తే॥గీ. రాజువడ బ్రాహ్మణుం డతిరయముమీర
బాసినచోటికి తనపిక్క బలముసూపి

కొంతదడవుకు సుచ్రిత సుంత సేద
దేరి కను విచ్చి జూడ నల్ దిక్కులందు. 167

క. జనసూన్య మయ్యె గేహము
జనపతి యొక్కరుడె యచట జచ్చినమాడ్కిన్
గనుపట్ట నామెకుందగ
మనమున హర్షంబు సంభ్రమంబుం గదురన్. 168

తే॥గీ. ఇట్టిసమయము జేకూర్చి నట్టిదేవు
డెట్టికరుణకు దానిల బుట్టినిల్లొ
దిట్టతనమును మదినెంతొ మట్టుపరచి
పట్టణము వీడి యొకత్రోవ బట్టిపోదు. 169

చ. అనివడిలేచి సుచ్రితయు నల్కుడు జేయక నిల్లువీడదా,
మనమున నెంచి దైవమిటు మానముగాచుట కెంతొసంబరం
బును సదనంబు వీడగను పుట్టువిషాదము సందడింపగా
వనితగృహంబు వీడుటయె బాగనియెంచెను నత్తరిందగన్. 170

ఉ. ఈవిధి నిల్లువీడగను నెంచి మహేశుని నిల్లువేడె నో
దేవ మదీయ మానమును దీనతవేడగ గాచినాడవో
భావజదర్ప సంహరణ పన్నగభూషణ పాపహారణా
బోవుచునుంటి గాశిగన బ్రోవుము బాలశశాంకధారణా. 171

చ. నిలయమ నిన్ను వీడుటకు నెంతొవిషాదమునొందుచుంటినీ
వలుగకుసుమ్ము నేనచట నాగకవత్తునునిన్ను గాంచనా
చెలువునిగూడి సత్వరమ చిన్నదనంబును బొందకుండుమీ
సలలితవృత్తి దీవనల సాగగనంపుమి బోయివచ్చెదన్. 172

తే॥గీ॥ ఇట్లు జింతించి యొకలేఖ నిరవుగాను
వ్రాసిగోడకు నమరించె వనరుహాక్షి

తనదుపతినచ్చినం దనదశయునతని
కెరుకజేయగ మదిలోన నెంచియపుడు. 173

సీ. పాణేశ విసునీవు వారణాశికిజను
నాటగోలెనుసరనాథుడిచట
ననుభంగపరుపంగ మనమునన్నూహించి
చెప్పశక్యముగానిచిక్కులెన్నొ
కల్పనజేయుచు కానిచేతలనెన్నొ
జేసెనుగాని దిగ్వాసుకరుణ
వడసిననిజమైన భక్తురాలనుగాన
దప్పించుకొనియిటు దాటివచ్చి.
గీ. యుండగారాదు దుర్జనుఁడున్న చోట
నట్లగాకయుగాశికి నరుగుకోర్కె
బుట్ట మనమున ధృతినెంతొ మట్టుబరచి
వారణాశికి నినుజూడ వచ్చుచుంటి. 174

క. అనివార్తిసినుచ్ఛ్రవతాఖ్యయు
మనమునవిశ్వేశు బెక్కు మార్గములదగన్
వినుతించి గాశికప్పుడు
జనియెను దన కాంతుజూడ సంతస మెసగన్ 1

చ. ధనమునొసంగుగాక పటుదార్ఢ్యము దేజము జూపుగాకనే
పనియొనరించుగాక బహుభంగుల దియ్యగ బల్కుగాకతా
గనలునుగాక దుష్టుడతి కష్టములెన్నియొ బెట్టుగాకిలన్
మనమున నెంచగా సుజన మానసమించుక యుం జలించునే. 17

ఉ. కాశికిబోయి బ్రాహ్మణుడు గాంచగనేరక రాజశేఖరున్
మోసముజేసె భూవిభుడు ముద్దియనేమియొనర్చెనోకదా

యీశ! పరాత్పరా! వరద యింతటికష్టముగల్గజేయవే
దాసుడగానెనీయెడల దప్పులజేసితినేకృపానిధీ- 177

తే॥గీ॥ ఇట్లుజింతించి దనయూరికేగనెంచి
బ్రాహ్మణోత్తముడతివేగబయలుదేఱి
దోవనవశకునములెన్నో దోచుచుండె
దుఃఖమింతయు మదినుండి తొలగనీక. 178

ఉ. వచ్చిగృహంబుజేరి తన భార్యగనుంగొన లేక భూసురుం
డచ్చెరువంది భూవిభుని నాత్మగతంబున నెంతొదూరుచున్
హెచ్చగుదుఃఖమంది తనహీనదశందలపోయుచుండితా
జచ్చుటమేలుగాదలచె సాధ్విగనుంగొనలేకయుండినన్. 179

క. బహుభంగులనీరీతిని
తహతహపడిభూసురుండు దద్దయుమదిలో
సహజమగుధైర్యమూనియు
నహహా యనియుత్తరంబు నలరుచుగనియెన్. 180

క. కనిదాని జదవగా దన
మనమున దుఃఖంబు మిగుల మ్రానుపడంగా
ఘనచరితు డాతడీగతి
జనియెను విలపింప భార్య సాధ్వి దలచుచున్.

ఉ. నిన్నెడబాసి యొంటిమెయి నేనెటు నిందు మనంగ నేర్తునే
పున్నమచంద్రుబోలు ముఖముం దగ జూడకనెట్టులుందునే
నెన్నడు విందునీపలుకు లెన్నడువాక్సుధ గ్రోలుదుందగన్
చిన్నదనంబు నొందు నిలుచేడియ నన్నెడబాసి బోయితే. 181

ఉ. ప్రీతిమెయిం దయారసము పెంపుదలిర్పగనీవు నా దెసన్
నీతులవెన్నొ జెప్పినవి నీతుడనై సరకింత జేయకన్

ఘాతుకుఁడా నరాధముని కల్మష బుద్ధినెఱుంగలేనియా
పాతకమంది యీగతిని బాధలనొందితి బ్రాణనాయకా. 183

చ. నినునవివేకియాఖలుఁడు నీచపు వృత్తి బలాత్కరించగా
మనమున నెంత గుందితివొ మానముఁ నెట్టులగాచికొంటివో
ఘనమగు శోకవహ్ని బడి గ్రాగుచు నేమియొనర్చితోననుఁ
అనుదినముఁ మదిందలచి యార్తిని నెట్లుమెలంగితో సతీ. 184

సీ. వేదార్థముం జెప్పవే యంచునుఁ జేరి
పేర్మిమచేసనుగు నా వెలది యెవరు
శిష్యవర్గమునన్ను జేరిపాదంబుల
నసుగజూచి ముదంబు నందునెవరు
వీణవాయింతుఁనా గానంబు వినుమంచు
ముదిత చిత్తునిజేయ ముదితయెవరు
ఎప్పుడెద్దిహితంబొ జెప్పక యే జేసి
మెప్పొందు నొప్పుల కుప్ప యెవరు

గీ. అయ్యయో యట్టినాసతి యరసిజూడ
నెంతగుందును నినుగూర్చి యేమిదలతు
విధికృతంబిట్టులుండంగ వివేకమెట్లు
గలుగునాకిల సుఖములు గలుగుటెట్లు. 185

ఆ. వె. ఇట్లుజింతనొంది యేర్పడ నృపునెంచి
బ్రతినలెన్నొ బల్కి బ్రహ్మణుండు
మోముజేవురింప ముడివడకనుబొమల్
రాదగ్రిమతిశయిల్ల రభసమునను. 186

తే. గీ. తులువపేర్లరి కాఁగులు బలికితివట
తెలసెనీదగుఘోతగ్రము దిక్కులేని

మగువలను బట్టి బాధింపఁ దగుదు గాని
ప్రజల నేలంగ జాలుదే పలువసీవు. 187

ఉ. నోరెటులాడెరా తులువ న్యూనత జెందగ జేయనాసతిఁ
గారుల వెన్నొ పేలితలు కాలునిచెంతకు బోయిచేరగా
నోరిదురాత్మ కాతరుణమొప్పగ దగ్గరియుండనీవిలన్
నేరుతువేసుబుద్ధులను నెవ్వరు చెప్పిన యేనిదుర్మతీ. 188

ఉ. భూసురునౌదునేని మహి భూరితపోనిధి నైతినేనియున్
నాసతిదాబతివ్రత య నన్యగుణాన్వితయయ్యె నేనినన్
మోసముజేసినట్టి ఖలుమూర్ఖదురాత్ము శిరంబువ్రక్కలన్
జేసియగానియీపురము జేరను దైవము సాక్షిదీనికిన్. 189

క. పలువిధముల నీగతినృపు
దలపోయుచు బ్రాహ్మణుండు తరగనికార్యం
బలవడ శాపంబిచ్చుచు
తొలగెను పట్టణమువీడి తోయ్యలిజూడన్. 190

తే.గీ. వారణాశికి బోయిన వనరుహాక్షి
నాధుకొరకట పట్టంపువీధులందు
సాధుజనులను మరిగల్గుసర్వజనుల
నరయుచుండెను నీగతికొరతలేక. 191

సీ. చూచితిరేనాధు సుజనబాంధవులార
మధురవాసియు లసన్ మధురభాషి.
కాంచితిరేనాధు ఘనతపోధనులార
భూసురుండును కళాభాసురుండు
కంటిరేమన్నాధు ఘనవేదవిదులార
రక్షితుండును దీనరక్షకుండు

కన్గొంటి రేనాథు గమలాక్షులారనా
సుందరుండును లోకసుందరుండు.

గీ. చెప్పగదరయ్య పుణ్యము జెందరయ్య
కావగదరయ్య నాగతిగాంచరయ్య
అబల బతి నెడబాసితినయ్య నాకు
జూపగదరయ్య నాప్రియుసుకృతమతిని. 192

శా. ఓకాశీపురనాథ భక్తవరదా యో సాంబవిశ్వేశ్వరా
యోకల్యాణి కృపానిధీ వరమతీ యోయన్నపూర్ణేశ్వరీ
యోకారుణ్యధసాల వాల వరదా యోవిష్ణురాజా యికన్
నాకుంజూపరదే మొకో ప్రియసఖున్ న్యాయంబొమీకుందగన్. 193

తే.గీ. అనుచుగంగను డాయంగనరుగుదెంచి
యచటివిప్రుల వేశ్వరనరసియరసి
గాంచనేరక దనప్రియుగాసినొంది
కాంతసువ్రత వేడెనాకాశనదిని. 1

క. సుజ్ఞానాంతరంగ మంగళ
విజయశ్రీజనిత సలిలవిమలతరంగా
నిజభక్త హృత్సుసంగా
భజియింతునునిన్ను గంగభక్తిచెలంగా.

ఉ. నిన్నుస్మరించి యెల్లరును నిత్యముసద్గతి జెందుచుండుటల్
నిన్నుస్పృశించి యెల్లరును నిర్మలులై దనరారుచుండుటల్
నిన్నుగనుంగొనంజనులు నేత్రములందరియింపజేయుటల్
నన్నుతకీర్తి నేవినియు జాలగజూచియు జేరవచ్చితిన్.

క. అమ్మనిన్ను జేరవచ్చితి
నమ్మా యేకపటమెరుగనమ్మా వినుమీ

పావ్మనక జేకొనందగు
నమ్మాత్మ ప్రియమొసగ నన్ను హరుబ్రియగొమ్మాత్మ.

సీ. ధారాధరోపమదంతి వర్గంబుల
మడియింప జాలెడుమకరములను
అవనీధరావళినైన నొక్కటబట్టి
మ్రింగజాలెడు ఘోరమీనములను
గండభేరుండంబు గబళించగాజాలు
భయజనకంబులౌ పక్షితతుల
భూమినిద్ధృణముగా మోయజాలిన పెద్ద
ఘోరాకృతులు గల్గుకూర్మములను.

గీ. నీదుకుక్షిని నిడుకొని నేర్పుగదుర
బోవుచుంటివి యనుపమ భూత్మదయను
స్త్రీని యబల నదృష్టవిహీనురాల
సమరవాహిని నన్ బ్రోవసరు డెనీకు.

చ. మరియునువిన్నపంబొకటి మంగళవాహిని యాలకించిన
న్నిరవుగనీదు కుక్షినిడి యెన్నిభవనంబుల కేని మత్ప్రియుల్
చిరతరపుణ్యా నాపురుషసింహుని వేదపరాయణుందగన్
నరగునగూర్ప గానివియొసల్పుచునుంటిని మత్ప్రణాముల్.

సీ. పడరానికష్టల్ బడిరెట్టు కేలకు
బలిగూడ జే చంద్రమతిబుడమిని
బలురక్కసుల పాలబడియు సన్మహిమచే
గూడలేదే సీతకూర్మిపతిని
వనవాస మజ్ఞాతవాసముల్ దాజేసి
పతులగూడదె ద్రౌపదీ తరుణియు

చండశాసనుఁడైన జమునితా వెరపించి
విభుబ్రతికించె సావిత్రి బుడమి.


గీ. సర్వభూతాత్మకుండగు స్వామినన్ను
మరచునే భక్తురాలను మహినిగాన
వడయకుందునె నాపతిబరగ నేను.
గంగనీకృపనైనను మంగళాంగి. 200

ఉ. అంగజదర్ప సంహరణు డా నతినిచ్చెనొ బోకుమంచునా
మంగళగాత్రి పార్వతిసుమంగళితో సుత నాకుచుంటివో
వెంగలినై ననుంగవయ వెక్కుడు దీయుచు సంచు నెంచితో
గంగశుభాంగినన్ననవు గాంచితొ నా దెస దోషముందగన్. 201

చ. అనుటయుగంగ మంగళతరాంగతరంగ సుసంగసత్కృపా
జనకమహాంతరంగ నిజసజ్జనహృద్ సరసీజభృంగ తా
మనమది పొంగ సువ్రతను మంగలతూర్యములుం జెలంగ హా
యనుచు జనుల్గనంగ సుదినబ్బురపాటొదవంగ జేకొనెన్. 202

గద్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధికజనిత ఆంధ్ర కవిత్వ ధారా కౌశ
లుండును, పరమభాగవత శ్రేష్ఠుండును, చిత్రలేఖ కళానిపుణుం
డును, గాన విద్యాభిలాషుండును, నగు పెదపాటి
వేంకట చలపతి జ్యేష్ఠపుత్రి వెంకటరమణ ప్రణీ
తంబైన సువ్రత యందు తృతీయా
శ్వాసము సమాప్తము.

సుప్రవృత



చతుర్థాశ్వాసము.

క. అక్కడి వారదిగన్గొని
మిక్కుటమగు నబ్బురంబు మీరినదుఃఖం
బెక్కుడగు భక్తితో మత
మొక్కంగా సాగిరిట్లు ముద్దియ కెలమిన్. 203

తే.గీ. అమ్మ న్నూనిసివనుకొంటి మంతెగాని
ధర్మదేవత పివని తలపులేక
పాదములకేము మొక్కని పాతకంబు
సైచి గొంపొమ్మ మముగూవి స్వర్గమునకు. 204

ఉ. ఏమితపంబు జేసితివో యెంతటి నోములు నోచియుంటివో
ల్వామున తల్లి నిన్నమర వాహినితాగొని పోయెరమ్మనా
నీమమదెంతయున్న మహిమిష్టమొయిన్ దపమొనరించినన్
నీమహిమంగనుంగొనగ నెవ్వరికేనియు శక్యమేమనన్. 205

క. ఎంతటిసుదినముమపలకు
నెంతటిభాగ్యంబొ దలప నెంతసుగతియో
చింతలవియన్ని దీరెను
స్వాంతములుంజల్లనయ్యె సాధ్వింజూడన్. 206

ఉ. ఈగతి సంస్తుతుల్ సలిపి యేగిరి వారుగృహంబులకోయన్
భోగములుంభుజించుటలు భూరితపంబుల కోసినాన్యథా
నేగగ లేనిజన్మమది యేలనటంచు మదిందలంచుగా
సాగిరియామె దాసుకృత జాలమదెంతటిదో వలంచగన్. 207

క. భూసురు[illegible] యమున[illegible]గ
గా[illegible] కొంగ [illegible] సతిన్
భా[illegible]ము [illegible]
వా[illegible] జి. 208

మ. జని[illegible] సౌధాంత భాగంబులన్
జన[illegible]బులు [illegible] యుతిముల్ సత్రింబులన్ వీధులన్
[illegible] గాంచంగలేకన్ సతిన్
జనియున్ [illegible] సాధ్వీందగంజూపగన్.

ఉ. అసమయంబు[illegible] కొందరుగూడి యద్భుతా
వేశులు [illegible] యన మధ్యమున్నయా
భూసురభార్య [illegible] చరిత్రము జూచి వేడ్కతో
భాసుర[illegible] నాటెల్లరున్. 210

సీ. భ[illegible]లుండిన
[illegible] వేడ్కనొకడు
తెల[illegible]
[illegible] బలుకు నొకడు
[illegible]
[illegible] నొకడు
[illegible]
[illegible] బలుకు నొకడు

గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]ము. 211

చ. కనుగొనిబ్రాహ్మణుండు జనకాంతయువద్దను నాత్మలోపలన్
ఘనమగుదుఃఖముంగదుర గాళ్ళదడంబడ నామెజేరగా
జనిచని యీశ్వరాయనుచు సాధ్వియటంచును మూర్ఛవోయెనా
జనులది జూచి విస్మయము సంభ్రమముంగని జూచుచుండగన్

క. అచ్చటివారాబ్రాహ్మణు
నచ్చెరువొందుచును జూచి యయ్యా రేయీ
జచ్చిన యువతింగనుగొని
హెచ్చుగ వీడడలనేద్ది హేతువొతలపన్.

తే.గీ. అనుచువారలుగారణ మరయుచుండ
కొంతతడవుకు విప్రుండు నుంతసేద
తేరివారల గన్గొని ధీరులార
ఆలకింతురె నామనవన్నలార.

క. ఓపుణ్యులారవినుడీ
యీపుణ్యాంగనయునాదు యిల్లాలుజుడీ
ఆపదల జెందిగంగయె
పాపని యీగతిని జెంద వచ్చెం జుండీ.

చ. అనితన వృత్తియున్ నృపతి యాగడముందను గాసికంపుటన్
ఘనమగు చిక్కులందనదు కాంతనుబెట్టుటవాదిగాగనా
జనపతిచేష్టలం దెలిపిసాధ్విగనుంగొనుదుఃఖమందగా
మనమున సంశయంబుగనిమారిటువల్కిరివారలప్పుడున్.

తే.గీ. అయ్యనీదగు కథనెల్లనాలకించి
జాలిపుట్టెనుగాని యీసాధ్విసీదు
భార్యయంటివి సీబల్కు బరిగమేము
నమ్మనొక్కటిదృష్టాంతరమ్ముగలదె.

తే. గీ. వారలీగతి ననుచుండ వనరుహాక్షి
కనుల విచ్చియు దననిజకాంతుజూచి
లేవనుంకించియును దనులేవలేక
బల్కె నీగతి సువ్రిత భవ్యచరిత.　　218

చ. కలగనుచుంటినో నిజమొ కాంతునిజూచెదు భాగ్యమబ్బెనే
నిలనదిగల్లనేరదని యీశ్వరుబత్ని సుగర్భవాసినై
మెలగెదనంచు నామె గనమేలిటు జేసురజేసెనాకుహా
కలుషములేనిపత్నులకు గల్గును భర్తృవియోగ దుఃఖముల్. 219

తే.గీ. అనుచు బల్కగ ప్లెల్లునామెజూచి
తల్లియీతనిమాటలు గల్లలనుచు
దలచితిమిగాని నిన్నిప డెలసెనిజము
సుఖము గనుమమ్మ నీప్రియసఖునిగూడి.　　220

క. ఈగీతివారుబల్కగ
నారీమణియప్లలార ననుబతి గూర్పగ
గోరె మిము గంగ పంపెను
మేరెమీసాటి బంధు లిమ్మహినాకున్.　　221

తే.గీ. అనుచు వారలగొనియాడి యబ్జవదన
గంగ కెదురయి తనహస్తకమలములను
మోడ్చితనమదిలో నెంతొ మోదమలర
ప్రార్థనలుజేసె నీగతిబతిసిగూడి.　　222

ఉ. అంబరో నీదయార్ద్రహృదయమ్మది గన్గొనినిన్ను జేరగా
నంబరమొందజేసితివి స్వాంతముజల్లనజేసి తమ్మరో
సాంబుడు నిన్ననూరకయె సాధ్వియటంచును దావరించెనే
యంబరవాహినీ జనని యద్భుతమయ్యెడు నీచరిత్రముల్.　　22

క. తల్లీనేనీ గుణయుతు
నిల్లాలై జన్మమొంద నెన్నిభవములన్
గొల్లలుగ వరము లిమ్మిక
జల్లనినీచూపులలర జననీగంగా. 224

క. అమ్మ నినువీడుటకునా
నెమ్మనమున దుఃఖమొదవు నిజమదినుమీమ్మా
నమ్మవలెనాదుమాటల
ఘుమ్మాయేటేటనిన్ను జూతుంజుమీమ్మా. 225

క. అమితమగుభక్తి నీగతి
నమరనదింబోగడి వారలరిగిరిపురికిన్
అమరనుతు విశ్వనాథుని
కమలేక్షణ యన్నపూర్ణ గాంచెదవేడ్కన్. 226

తే.గీ. అరిగివారలు విశ్వేశ్వరాలయంబు
గాననేగియునచట నాగరళకంఠు
నమితమౌభక్తి మదిలోన నమరనపుడు
బ్రార్థనలుజేసిరీగతి బ్రమదమునను. 227

సీ. సుజనహృద్ధరణాయవిజితేంద్రియపరాయ
దివిజకోటి నుతాయ తేనమోస్తు
గిరిరాజజాపాయగిరిరాజ చాపాయ
త్రిభువనవినుతాయ తేనమోస్తు
పన్నగభూషాయ భవ్యచరిత్రాయ
త్రిపురసంహారాయ తేనమోస్తు
పావకనయనాయ బాల చంద్రధరాయ
త్రిశిఖభృద్ధస్తాయ తేనమోస్తు.

గీ. దీనరక్షణ బిరుదాయ తే నమోస్తు
జ్ఞానదీపికదాత్రాయ తే నమోస్తు

జానకీపతి సేవ్యాయతేనమోస్తు
మానినీమానరక్షాయతే నమోస్తు. 228

మ. అనియీరీతిని వెక్కులైన గతులన్నాదంపతుల్ యిర్వురున్
ఘనువిశ్వేశ్వరు గాలకంఠునిదగన్ గాశీపురాధీశ్వరున్
వినుతింజేసియు వారలప్పుడు లస్వద్విఖ్యాతిభక్త్యుద్ధతిన్
జనిరుర్వీశుని జూతమంచు మదిలో సంతోషముంజెందుచున్. 229

క. చనివారురాజుజూచియు
మనుజేశ్వర నీకు మామమనవి దెలుపగా
జనుదెంచినారమిప్పుడు
వినవలెమమసాంతముగను వినుగక వేడ్కన్. 230

ఉ. దుష్టులశిక్షజేయుటయు ధూర్తుల నుక్కడగించి వేయుటల్
శిష్టులగాచి యెల్లపుడు శ్రీయుతులందగ వారిజేయుటల్
కష్టపుగాలమందు బ్రజకాంక్షల దీర్చి తరింపజేయుటల్
యిష్టముతోడ భూరమణు లెప్పుడు జేయుటకృత్యముర్వరన్. 23

తే.గీ. ఎల్లశ్రీలకు మహిబుట్టినిల్లనంగ
జెల్లుమధురనునివసంబు జేతునేను
భూసురుండను తపసిని పూజ్యురాలు
మైనయీసతి నాభార్య యగునుజుమ్ము.

ఉ. ఆపురినేలు భూరమణు డాత్మయొకింతయు భీతిజెందకన్
బాపములేక యొనర్చుదగ బాధలబెట్టెడు నెల్లవారలన్
గాపురమింకనాపురిని గష్టమటంచును నెంచినేనునీ
ప్రాపునగోరివచ్చితిని బాధల మాన్పెదవంచు భూవరా.

తే.గీ. అనుచు దనగాశికంపుట యాదిగాగ
నృపుడానర్చినచేతల నేర్పుగదుర
నెత్తి జెప్పగనాన్నృపసత్తముండు
బల్కెనీగతి భూసురు భామడప.

ఉ. భూసురవర్య నిన్వెసగ బుట్టెను దుఃఖము నామనంబునన్
గాసిని జెందకుండుమిక గాంతయు నీవు సుఖంబు నొందగా
జేసెదనాదురాత్ము యముచెంతకుబంపి పురంబు వారికిన్
జేసెద మేలునామధుర జేకొనియుంచెద నాదుపాలనన్. 235
చ. సమరముజేయ నేదినము సగ్వశుభప్రద మంచు నెంచుదో
యమరసమాన నీవిపుడ నానతి నీయుము యప్పుడే వెసన్
గ్రమమునవచ్చి యాఖలుని కాలునిచెంతకు బంపిమీదియా
శ్రిమలను దీర్చిమీకు దగసంతసమిచ్చెద భూసురాగ్రణీ. 236
క. అనిరాజు వల్క విప్రుడు
ఘనమగుసంతసము జెంది కాకుదలిర్పన్
అనిజేయ దగిన నొకశుభ
దినమదనియమించె నవుడె ధీరత మెరయన్. 237
తే.గీ. అప్పుడే మంత్రిబిలువంగ నంపిరాజు
వానిగన్గొని భూసురవాంఛ దెలుప
వల్లెయనిజెప్పి యామంత్రివరుడు వేగ
దగినయత్నంబు జేయించె దాడివోవ. 238
చ. తరుణమువచ్చుదాక సటధాత్రినురుండు సతీసమేతుడై
పరమదయాళుడున్నిగుల పౌరుషశాలియునైన భూవిభున్
నిరతముబాయకుండి తగనేర్చుకొలంది హితోపదేశముల్
జరుపుచునుండె సంగరము సల్పగబోయెడునంతదన్కయున్. 239
తే.గీ. తరుణమదివచ్చె ముదమున ధాత్రివిభుడు
కరిబలంబును తురగముల్ కాల్బలంబు
బలసి తనుగొల్వ మంగళ వాద్యములతో
జెలగుచును నేగె యుద్ధము జేయువేడ్క. 240
ఉ. భూపవిభు డేగుచుండగని భూరిబలంబునతోడ నాతడున్
భాపమునందు గాతుకము బట్టగ జాలక బోరువెళ్లెనున్

కేసశోమంగళధ్వనులు జేయుచునుండగ మోదమందుచున్
రావిభుజంపగా జనెను రాఘవుడో యన నొప్పుచుండగన్. 241

తే॥గీ. పోయి మధువును జేరి యాపుడమితేని
కెరుకజేసెను దనరాక నిరవుగాను
వానునుండగు సన్నాహ మాచ్చరింప
గనువొసంగెను యారోజు గనుచుదనుక. 242

మ. ఇరుపక్షంబులవారు యుద్ధవనిలో నేర్పాటుగానిల్చియున్
కరిపత్రాళివళితో పదాతుల లసద్గాంభీర్యనాదంబుతో
గరిమంజూపుచు బోరుచుండి రెలమిన్ గార్యాతిరేకంబునన్
దురమొప్పెన్ రఘువీర రావణులతో తుల్యంబు నానుర్వరన్. 243

క. ఈగీతి మూడుదినములు
బోరాటను సల్పనపుడు బూజ్యుడు కాశీ
వీరుడు జయమునుబొందెను
ధీరత మధు రేశుజంపి తేజమెలర్పన్. 244

తే॥గీ. వంశిజయలక్ష్మిగొన్నయా జనవిభుండు
భూసురుంజూచి ముదమున బుణ్యచరిత
సంతసించితె మదిలోన జింతమాని
యనుచు నోదార్చె భూసురు నధిక కరుణ. 245

చ. అనుటయు బ్రాహ్మణుండపుడు నాత్మగతంబున మోదమందుచున్
జనపతిజూచి భూరమణ సంతసమందితి గానియాపయిన్
జనములుమెచ్చ నీమధుర సర్వశుభప్రద మాటనిప్పుడే
ఘనముగ గొంచునేలుమిక కాంక్షది యొక్కటియే మనంబునన్

తే॥గీ. అనుచు భూసురు డీగతి నానుచుండ
పౌరులెల్లరు జనుదెంచి బహువిధముల
గాశిపురనాథు బొగడిరి కాంక్షమీర
జయజయ ధ్వనులెసగంగ సంతసమున.

శా. దేవా కాశిపురీశ్వరాయిటుపయిన్ తేజంబు సౌఖ్యోన్నతిన్
ఏ వేళన్ నినుగొల్చుచుండగ మదిన్ యింపొందుచున్ దగన్
నీ వెల్లప్పుడు సర్వసౌఖ్యములతో నేలంగనుర్వీస్థలిన్
దేవుండిచ్చును గాత నీకు వరమున్ స్థిరత్వమే పొంగగన్.

ఉ. పావితివయ్యా మావెతల భవ్యగుణాకర పార్థివోత్తమా
పావితివయ్యా యీఖలుని బాపితివీపురి దైన్యమంతయు
న్నీ పురి నెల్లకాలమును నేలుము భూసుర సాజ్ఞమీరకన్
శ్రీపతి నిన్ను నెల్లపుడు శ్రీయుతుజేయుత భూమిపోత్తమా.

క. అని బాగడి సుచరితామణి
గని వచ్చిన వారలెల్ల గారవమొప్పన్
వినుతింప జొచ్చిరామెయు
దనయను రాగంబు జూపె దద్దయువేడ్కన్.

సీ. మహిమచే సావిత్రి మగని తా బ్రతికించు
కొని సుఖమొందెను కోర్కెలలర
పడరాని కష్టముల్ బడియు ద్రౌపది తన
పతులకు గూర్చెదా బరనసుఖము
తననిష్టచేతనే దమయంతి దనపతి
గూడి సుఖంబుల గుడిచె నెలమి
పతిదాన బద్ధంబు బల్కనీయక నుండి
మహిమచే దాచంద్రి మతియు విలను

తే॥గీ. అట్టివారలు నినుబోల రనగవచ్చు
నీదుమహిమచే నీపతి నీవెగాక
ఎల్లప్రజలును సంపన ముల్లములను
బొందిసుఖముల దేలుచు నుందురింక.

తే॥గీ. అనుచు బల్కెడువారల నపుడు రాజు
గాంచి జనులార మీరదగు కాంక్షదీర్చ

భాసురలీలను గృహాగ్ర
వేశింపై యనుభవించు [illegible] సుఖంబుల్. 256

తే.గీ నాటగోలెను [illegible]
జారపురుషులు మరిగెల్లు [illegible]రులెల్ల
భయమునొందగ జేయుచు [illegible]జల [illegible]
సౌఖ్యములనిచ్చి యేలెను సంతిసముగ. 257

తే.గీ. [illegible]సతులను గోరు [illegible]
రాజగాని దలంప [illegible]
ఇహాపరంబుల [illegible]
కష్టముల నొందు నామాటస్పష్టమయ్యె. 258

చ. ధనమనిపోవు దేహమును దారిద్ర్యము పోవును [illegible]
మనమున ధైర్యముం జెడును మానుషముం [illegible]
దినదిన గండముల్ గలుగు [illegible]
జనదటుగాం [illegible] సంగమ [illegible] 259

క. ఈశుభ చరితమునెప్పును
భాసురముగ జదువు [illegible]
దోసముల సంటసీయక
నీశుడు దయనిచ్చుగాత [illegible] శుభముల్. 260

గద్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధిక [illegible] లుండును, పరమభాగవత శ్రేష్ఠుండును, [illegible] మును, గాన విద్యాభిలాషుండును [illegible]
వేంకటచలపతి జ్యేష్ఠపుత్రి [illegible]
బైన సుచరిత యందు [illegible]
[illegible]